
ఆంధ్రజ్యోతి
**** ఇఫ్తార్: 6.23 | సహర్: 5.21 (బుధవారం)
ANDHRAJYOTHY



నల్లగొండ

మంగళవారం 4 మార్చి 2025

హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	:18004251442
యాదాద్రి	:1800 425 7106
సూర్యాపేట	:1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 60

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.110	170	190
సూర్యాపేట	రూ.125	170	200
నల్లగొండ	రూ.125	170	194

ఉష్ణోగ్రత గరిష్ఠం 35.0 । కనిష్ఠం 19.4

● శేషవాహనంపై నృసింహుడు



యాదగిరిగుట్ట లక్ష్మీనృసింహుడి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం స్వామివారు మత్స్యావతారంలో దర్శనమిచ్చారు. అదేవిధంగా స్వామివారిని పెళ్లి కుమారుడిగా ముస్తాబు చేసి సేవించారు. సాయంత్రం శేషవాహనంపై తిరువీధి సేవ నిర్వహించారు.

(ఆంధ్రజ్యోతి, యాదాద్రి, యాదగిరిగుట్ట) •6లో..

ముందుకు సాగని డిజిటల్ క్రాప్ సర్వే

● సిగ్నల్ అందక, భూములు తెలియక మందకొడిగా
● యాదాద్రి జిల్లాలో 50శాతం సర్వేనే పూర్తి •7లో..





నల్లగొండ జిల్లా కేంద్రంలో కౌంటింగ్ నిర్వహిస్తున్న సిబ్బంది



విజయం సాధించిన పీఆర్టీయూ అభ్యర్థి పింగిలి శ్రీపాల్‌రెడ్డికి ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న ఆర్వో ఇలా త్రిపాఠి

పీఆర్టీయూకే పట్టం

» శ్రీపాల్‌రెడ్డి విజయం » ద్వితీయ ప్రాధాన్య ఓట్లతో గెలుపు

హోరాహోరీగా సాగిన నల్లగొండ-ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానంలో పీఆర్టీయూ అభ్యర్థి పింగిలి శ్రీపాల్‌రెడ్డి విజయం సాధించారు. సమీప ప్రత్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్సీ,యూటీఎఫ్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి కంటే ఆధిక్యం సాధించిన శ్రీపాల్‌రెడ్డి గెలుపొందినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి,నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం రాత్రి అధికారికంగా ప్రకటించారు. మూడో స్థానంలో పీసీసీ అధికార ప్రతినిధి, టీపీఆర్టీయూ అభ్యర్థి గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి నిలిచారు. హర్షవర్ధన్‌రెడ్డి నిష్క్రమణ (ఎలిమినేషన్) తర్వాత శ్రీపాల్‌రెడ్డికి 11099 ఓట్లు రాగా, నర్సిరెడ్డికి 8,448 ఓట్లు వచ్చాయి. తొలుత మొదటి ప్రాధాన్య ఓట్ల లెక్కింపు అనంతరం కోటా ఓటు 11,821 ఓట్లు ఎవరికీ రాకపోవడంతో ద్వితీయ ప్రాధాన్య ఓట్లను లెక్కించారు. మొదటి ప్రాధాన్య ఓట్ల లెక్కింపు అనంతరం అతి తక్కువ ఓట్లు వచ్చిన స్వతంత్ర అభ్యర్థులు 13 మందిని 14వ రౌండ్ వరకు ఎలిమినేట్ చేస్తూ ద్వితీయ ప్రాధాన్య ఓట్లు లెక్కించారు.

-(ఆంధ్రజ్యోతి ప్రతినిధి,నల్లగొండ)

నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఆర్జాలబావి వద్ద ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రంలో సోమవారం ఉదయం 8గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ మొదలైంది. ఉదయం 7గంటలకే ఎన్నికల పరిశీలకుడు రాష్ట్ర పర్యావరణ, అటవీ, సైన్స్, టెక్నాలజీశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మహ్మద్ నదీమ్ అహ్మద్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్‌చంద్రపవార్ కౌంటింగ్ కేంద్రం వద్దకు చేరుకున్నారు. అభ్యర్థులు, పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ తాళాలు తెరచి బ్యాలెట్ బాక్సులను పటిష్ఠ భద్రత నడుమ కౌంటింగ్ హాల్‌కు తరలించారు. ఎనిమిది రౌండ్లలో బ్యాలెట్ బాక్సుల్లోని బ్యాలెట్ పేపర్లన్నింటినీ ఓ డ్రమ్ములో వేసి కలిపారు. ఆ తర్వాత 25 బ్యాలెట్లను ఒక కట్టగా కట్టారు. మొత్తం 25 టేబుళ్లకు ఈ బ్యాలెట్లను సమానంగా పంపిణీ చేశారు. ఈ ప్రక్రియ మొత్తం ఉదయం 11.30లోగా పూర్తి చేసి, అప్పటి నుంచి టేబుళ్ల వారీగా కౌంటింగ్‌ను ప్రారంభించారు. మధ్యాహ్నం 3.40లోగా మొదటి ప్రాధాన్య ఓట్ల లెక్కింపు పూర్తిచేసి, చెల్లని ఓట్లను, చెల్లిన ఓట్లను తేల్చేశారు. నియోజకవర్గంలో మొత్తం 25,197 ఓట్లకు 24,135 ఓట్లు పోలయ్యాయి. అందులో 494 ఓట్లు చెల్లకుండా పోయినట్లు నిర్ధారించారు. 23,641 ఓట్లను పరిగణనలోకి తీసుకొని కోటా ఓటు 11,821గా నిర్ధారించారు. మొదటి ప్రాధాన్య ఓట్లలో ఎవరికీ కోటా ఓటు రాకపోవడంతో మధ్యాహ్న భోజన విరామం అనంతరం 4.15గంటల నుంచి ద్వితీయ ప్రాధాన్య ఓట్ల లెక్కింపును ప్రారంభించారు.

15వ రౌండ్ నుంచి కీలక అభ్యర్థుల ఎలిమినేషన్

ఎమ్మెల్సీ కౌంటింగ్‌లో ఎవ్వరికీ కోటా ఓట్లు 11,821 రాకపోవడంతో రెండో ప్రాధాన్య ఓట్లు ఎలిమినేషన్ పద్ధతిలో లెక్కించారు. అయితే 14వ రౌండ్ వరకు అతి తక్కువ ఓట్లు వచ్చిన అభ్యర్థులను...



- మిగతా 7వ పేజీలో...



ఉపాధ్యాయుల ఆత్మ గౌరవానికి సూచిక

నా గెలుపు ఉపాధ్యాయుల ఆత్మ గౌరవానికి సూచిక. ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యల పరిష్కారానికి నా వంతుగా నిరంతరం శ్రమిస్తా. రాజకీయాలకు అతీతంగా ఉపాధ్యాయుల కోసం పోరాడతాం. ఉపాధ్యాయుల పక్షాన రానున్న ఆరేళ్లు కృషి చేస్తా. ప్రభుత్వంతో మాట్లాడి అన్ని సమస్యల పరిష్కారానికి ప్రయత్నం చేస్తాం.

- పింగిలి శ్రీపాల్‌రెడ్డి

చెల్లని ఓట్లు ఇలా..

2019లో	2025లో
858	494

క్రస	అభ్యర్థి	రౌండ్-1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	15	16	17	18	19	మొత్తం
1	పింగిలి శ్రీపాల్‌రెడ్డి	6035	0	0	0	3	4	3	2	1	6	22	14	15	60	751	757	1348	2078	2870	13969
2	అలుగుబెల్లి నర్సిరెడ్డి	4820	0	0	0	3	2	1	10	0	6	10	7	25	62	259	455	788	2000	0	8448
3	గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి	4437	0	1	2	1	2	1	3	1	3	12	20	19	94	203	510	725	0	0	6034
4	పూల రవీందర్	3115	0	0	2	1	1	5	2	9	5	13	28	21	47	368	375	0	0	0	3992
5	పులిసర్వోత్తంరెడ్డి	2289	0	0	0	1	0	5	2	5	2	12	15	6	57	251	0	0	0	0	2645
6	సుందర్‌రాజు	2040	0	1	1	1	3	0	2	1	6	14	9	13	50	0	0	0	0	0	2141
7	కొలిపాక వెంకటస్వామి	421	0	1	0	0	0	1	0	0	2	1	7	6	0	0	0	0	0	0	439
8	దామెర బాబురావు	128	0	0	0	0	0	0	0	0	0	1	3	0	0	0	0	0	0	0	132
9	జె.శంకర్	113	0	1	0	0	0	1	0	2	0	3	0	0	0	0	0	0	0	0	120
10	ఏలె చంద్రమోహన్	100	0	0	0	0	0	0	0	0	2	0	0	0	0	0	0	0	0	0	102
11	తాటికొండ వెంకటరాజయ్య	36	0	0	0	0	0	1	0	2	0	0	0	0	0	0	0	0	0	0	39
12	జంగిటి కైలాసం	26	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	26
13	పన్నాల గోపాల్‌రెడ్డి	24	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	24
14	అర్వ స్వాతి	19	0	0	0	0	1	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	20
15	లింగిడి వెంకటేశ్వర్లు	15	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	15
16	తలకోల పురుషోత్తంరెడ్డి	11	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	11
17	బంకా రాజు	7	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	7
18	కంటె సాయన్న	4	1	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	5
19	చలిక చంద్రశేఖర్	1	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	1
	ఇన్‌వ్యాలీడ్	0	0	1	2	1	2	2	3	5	7	14	17	27	69	309	548	1131	1956	5578	9672

కోర్టు నిర్మాణం పూర్తి చేయాలి

జిల్లా ప్రధాన న్యాయాధికారి నాగరాజు



నిడమనూరులో కోర్టు భవనాన్ని పరిశీలిస్తున్న జిల్లా ప్రధాన న్యాయాధికారి నాగరాజు

నిడమనూరు,మార్చి 30(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో నిర్మిస్తున్న మున్సిఫ్ కోర్టు భవన నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా ప్రధాన న్యాయాధికారి నాగరాజు ఆదేశించారు. సోమవారం ఉదయం నిడమనూరులో కోర్టు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. భవనం అంతటా కలియతిరిగి అన్ని గదులను పరిశీలించారు. పనుల పురోగతి గురించి కాంట్రాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఎన్ని రోజుల్లో నిర్మాణ పనులు పూర్తి చేస్తారని ప్రశ్నించగా, రెండు వారాల్లో పనులు మొత్తం పూర్తి చేస్తామని కాంట్రాక్టర్ తెలిపారు. నిర్మాణం పనులను వేగవంతం చేయాలని, పనులను నాణ్యతగా చేపట్టాలన్నారు. కోర్టు భవనం పూర్తయితే కక్షిదారులకు సత్వర న్యాయం జరుగుతుందని అన్నారు. పనులను జాప్యం చేయకుండా సత్వరమే పూర్తి చేసి అప్పగించాలని ఆదేశించారు. ఆయన వెంట స్థానిక జూనియర్ సివిల్ జడ్జి స్వప్న, కోర్టు సూపరింటెండెంట్ శర్మ, ఏఎస్‌ఐ, సిబ్బంది ఉన్నారు.

బాధిత మహిళలకు అండగా ఉండాలి



భరోసా సమీక్షలో మాట్లాడుతున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్, పాల్గొన్న జిల్లా అదనపు అండ్ సెషన్స్ జడ్జి కులకర్ణి, డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ చైర్‌పర్సన్ దీప్తి

నల్లగొండ, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): లైంగిక వేధింపులకు గురైన బాధిత మహిళలకు అండగా ఉండి భరోసా కల్పించాలని జిల్లా అదనపు, సెషన్స్ జడ్జి కులకర్ణి, డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ చైర్‌పర్సన్ దీప్తి అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఆధ్వర్యంలో భరోసా కన్వెన్షన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహిళల భద్రత, పిల్లల రక్షణ, బాధితులకు న్యాయం అందించడంలో సంబంధిత విభాగాల మధ్య సమన్వయం ఉండాలన్నారు. లైంగిక వేధింపులు, గృహహింస, బాలలపై హింసకు గురైన వారికి భరోసా కేంద్రం ద్వారా మద్దతు అందిస్తామన్నారు. బాధితులకు సత్వర న్యాయం అందించడం జరుగుతుందన్నారు. అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ మౌనిక, హరికృష్ణ, కృష్ణ, మోహన్‌రావు, హరిత, శ్రీధర్, గణేష్, అంజలి, నళిని, తదితరులు పాల్గొన్నారు.

చివరి ఆయకట్టు వరకు నీరందించాలి

» నీటి సరఫరాను అధికారులు పర్యవేక్షించాలి » విద్యుత్ సరఫరాలో లోటు రావద్దు » ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న సీఎస్ శాంతికుమారి

భువనగిరి (కలెక్టరేట్), మార్చి 3 (ఆంధ్రజ్యోతి): రైతాంగానికి యాసంగిలో చివరి ఆయకట్టు వరకు నీరందించి నీటి సరఫరాను అధికారులు పర్యవేక్షించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. సాగు నీరు, విద్యుత్ సరఫరా, అధికారులు గురుకులాల సందర్శనపై జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆమె సమీక్షించారు. సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ సాగుకు విద్యుత్ సరఫరాలో లోటు రావద్దని, ప్రణాళిక ప్రకారం రిజార్వాయర్ల నీటిని వినియోగించుకోవాలని సూచించారు. ఈ సీజన్‌లో ముఖ్యంగా సిద్దిపేట, జనగామ, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, వనపర్తి జిల్లాల్లో నెలకొన్న నీటి సమస్యలను పర్యవేక్షిస్తూ పొలాలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చివరి ఆయకట్టు పొలాలకు నీరు అందకపోవడం, భూగర్భ జలాలు తగ్గడం వల్ల కొంతమేరకు రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న అంశంపై దృష్టి సారించాలని చెప్పారు. ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరాలో లోటు రావద్దని, పీక్ డిమాండ్‌కు తగ్గట్టుగా రెడీగా ఉండాలని డిస్కమ్ అధికారులకు సూచించారు. గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలలో అధికారుల సందర్శన తర్వాత మార్పులు వచ్చాయని డైట్ మెనూ పక్కాగా అమలు చేస్తుండటంతో ఆహార నాణ్యత పెరిగిదన్నారు. అదేవిధంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ హనుమంతరావుతో పాటుగా విద్యుత్, వ్యవసాయ, నీటి పారుదల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో

నలుగురు మృతి

•6లో..

తనిఖీచేస్తుండగానే

ఇసుకాసురుల పరార్

•6లో..

హాలియాలో పట్టపగలు

దొంగల బీభత్సం

ఆకలి తీరుస్తున్న

‘అన్నపూర్ణ’

» రూ. 5 భోజనంతో బాటసారుల సంతృప్తి
» నీలగిరిలో రెండున్నరేళ్లుగా నడుస్తున్న అన్నపూర్ణ కేంద్రాలు
» హరే రామ హరే కృష్ణ, మునిసిపల్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహణ



•8లో..

100శాతం పన్నులు వసూలు చేయాలి

డీపీవో కొండా వెంకయ్య



కట్టంగూరులో మాట్లాడుతున్న డీపీవో వెంకయ్య

కట్టంగూరు, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాల్లో పన్ను బకాయిలను 100శాతం వసూలు చేసే లక్ష్యంగా పంచాయతీ కార్యదర్శులు పనిచేయాలని జిల్లా పంచాయతీ అధికారి కొండా వెంకటయ్య అన్నారు. కట్టంగూరులోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం జరిగిన పంచాయతీ కార్యదర్శుల మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. పంచాయతీల్లో పన్ను వసూళ్లు, గ్రామాల్లో వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈనెలాఖరు వరకు అన్ని రకాల బకాయిలను వసూలు చేయాలని ఆదేశించారు. పన్నుల వసూళ్లపై నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత కార్యదర్శులపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామపంచాయతీల్లో నీటిఎద్దడి నివారణకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. కార్యక్రమంలో నల్లగొండ డివిజన్ పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో జ్ఞానప్రకాశ్‌రావు, ఇన్‌చార్జి ఎంపీవో చింతమల్ల చలపతి, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సెమినార్‌కు బాలరాజు



ముద్దాడ బాలరాజు

డిండి, మార్చి 3(ఆంధ్రజ్యోతి): డిండి మండలంలోని తవక్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ముద్దాడ బాలరాజుకు యూజీసీ నిర్వహించే జాతీయ సెమినార్‌కు సోమవారం ఆహ్వానం అందింది. ఈనెల 6, 7 తేదీల్లో గుంటూరు జిల్లాలోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరిగే ఎడ్యుకేషనల్ పర్‌స్పెక్టివ్స్ అండ్ రోల్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేటర్స్ ఇన్ ఇండియా(విద్యా దృక్పథాలు మరియు భారతీయ ఉపాధ్యాయ విద్యావేత్తల పాత్ర) అనే అంశంపై ప్రసంగించనున్నారు. రెండు రోజులపాటు జరిగే ఈ సదస్సుకు జాతీయ విద్యావేత్తలు, విషయ నిపుణులు, యూనివర్సిటీ ప్రొఫెసర్లు, రిసెర్చ్ స్కాలర్స్ హాజరవుతారని తెలిపారు. భారతీయ విద్యా విధానాలు, నూతన దృక్పథాలపై సూచనలు చేసే అవకాశం రావడం బాధ్యతగా భావిస్తానని బాలరాజు ఈ సందర్భంగా తెలిపారు. ఉపాధ్యాయుడిగా, బోధనా విధానాల విశ్లేషకుడిగా, పోటీ పరీక్షల విషయ నిపుణుడిగా సేవలు అందిస్తున్న బాలరాజుకు ఈ సదస్సుకు ఆహ్వానం రావడంపై ఎంఈవో గోప్యానాయక్, ప్రధానోపాధ్యాయులు రాజేందర్‌రెడ్డి, వెంకటేష్ హర్షం వ్యక్తం చేశారు.

మత్స్యావతారంలో లక్ష్మీనృసింహుడు

● యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవంలో అలంకారోత్సవాలు ప్రారంభం

● కొనసాగుతున్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు

భగవంతుడి అవతారాల్లో మత్స్యావతారం మొదటిది. వేద ప్రామాణికంగా అత్యంత విశేషమైన మత్స్యావతారంలో ఏకశిఖరవాసుడు యాదగిరిగుట్ట లక్ష్మీనారసింహుడు సోమవారం భక్తజనకోటి పూజలు అందుకున్నారు. దివ్యఅలంకరణలో ఉత్సవ మండపంలో నృసింహుడు భక్తులకు కనువిందుచేశాడు. యాదగిరిగుట్ట లక్ష్మీనృసింహుడి తిరు కల్యాణ బ్రహ్మోత్సవాల్లో మూడో రోజు సోమవారం స్వామివారిని పెళ్లికుమారుడిగా ముస్తాబు చేసి సేవించారు. శ్రీమహావిష్ణువు అవతార రూపాల్లో స్వామిని అలంకరించి సేవించడం ఈ ఉత్సవాల్లో విశిష్టత. ముగ్ధమనోహరంగా అలంకరించిన స్వామి వారిని భక్తులు సేవించారు. వేద మంత్రోచ్ఛరణలు, మూలమంత్ర జపస్తోత్రాలతో మంగళవాయిద్యాలు మోగుతుండగా భక్తుల గోవింద నామస్మరణల నడుమ స్వామివారి అలంకార ఉత్సవ సేవ తిరువీధుల్లో ఊరేగించారు.

(ఆంధ్రజ్యోతి-యాదగిరిగుట్ట)



మత్స్యావతారంలో లక్ష్మీనృసింహుడు



శేషవాహన సేవలో ఊరేగింపు

శేషవాహనంపై స్వామివారు..

స్వామివారి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి లక్ష్మీనృసింహులు శేషవాహన సేవలు అందుకున్నారు. శేష వాహనుడిపై తిరుమాడవీధిలో ఊరేగారు. ఆదిశేష వాహనాన్ని భక్తులు కనులారా దర్శించుకున్నారు. ఈ బ్రహ్మోత్సవాలను ప్రధానార్చకులు నల్లందీగల్ లక్ష్మీనరసింహాచార్యులు, కాండూరి వెంకటాచార్యులు ఆధ్వర్యంలో హవనం కార్యక్రమం నిర్వహించి మూలమంత్ర జపం, వేద పారాయణాలు ప్రారంభించారు.



స్వామివారికి మొక్కుతున్న భక్తులు

బ్రహ్మోత్సవాల్లో నేడు

బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం హవనం, వేద పారాయణాలు పఠించి వటపత్రశాయి అలంకరణలో స్వామిని అలంకరిస్తారు. రాత్రి హంస వాహనంపై స్వామివారి సేవ జరుగనుంది.

కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త భాస్కరాయణి నర్సింహమూర్తి దంపతులు, ఈవో భాస్కర్‌రావు, డీఈవో దోర్బల భాస్కర శర్మ, ఏఈవోలు ప్రతాప నవీన్‌కుమార్ శర్మ, గజ్వెల్లి రమేష్‌బాబు, రఘు, పర్యవేక్షకులు నాగుల మహేష్‌గౌడ్, దీరావత్ రామరావునాయక్, రాజన్‌బాబు, వాసం వెంకటేశ్వర్లు, దాసోజు నరేష్, రాకేష్‌రెడ్డి, ముద్దసాని నరేష్, వేముల వెంకటేశ్, ఉద్యోగులు పాల్గొన్నారు.

గరికపాటి ఆధ్యాత్మిక ప్రవచనం

బ్రహ్మోత్సవాల ప్రారంభం రోజు నుంచి నిత్య సాయంత్రం 6 నుంచి 9 గంటల వరకు సహస్రవధాని, పద్మశ్రీ, డాక్టర్ గరికపాటి నరసింహరావు ప్రవచనాలు కొనసాగాయి. ఎర్రప్రగడ విరంచిన నృసింహ వైభవం, మధ్యలో ఆధ్యాత్మిక బోధనలతో భక్తుల్లో భక్తిభావం పెంపొందించేలా ప్రవచించారు. మూడు గంటల పాటు సాగిన గరికపాటి కార్యక్రమంలో భక్తులు మంత్రముగ్ధులై ఆసీనులయ్యారు.

కొనసాగుతున్న సంగీత సభలు

బ్రహ్మోత్సవాల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఉదయం నుంచి నిర్వహించారు. 6 నుంచి 6.45 గంటల వరకు మార్కండేయ (భూదాన్‌పోచంపల్లి) భజన మండలి, జైశ్రీరాం భక్త భజన (మైలార్‌గూడెం) మండలి భజన, 7.30 నుంచి 8 గంటల వరకు ఆస్థాన విద్యాంసుల మంగళవాయిద్యం, 8 నుంచి 8.30 గంటల వరకు ఆస్థాన వైదిక ప్రార్థన, 8.30 నుంచి 10 గంటల వరకు బ్రహ్మశ్రీ శ్రీనివాసశర్మ(హైదరాబాద్) పోతన భాగవత అంతర్గత రహస్యాలు, నవవిధ భక్తితత్వంపై ఉపన్యాసం, 10 నుంచి 11.30 గంటల వరకు శ్రీపాల రామాంజనేయ భాగవతార్ (బీమవరం) సీతాకల్యాణం హరికథ, 11.30 నుంచి మధ్యాహ్నం 12.15 గంటల వరకు పీ వినయ్‌కృష్ణ(హైదరాబాద్) వయోలిన్ శాస్త్రీయ సంగీతం, 12.15 నుంచి 1 గంటల వరకు కుమారి సూరపనేని అనన్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శలు భక్తులను అలరించాయి. ఇదిలా ఉండగా నీలిమ ఆసుపత్రి వైద్యులు కొండపైన ఉదయం 9 నుంచి 2 గంటల వరకు వైద్యశిబిరం నిర్వహించారు.



తితిదే పట్టువస్త్రాల అందజేత

యాదగిరిగుట్ట, మార్చి 3 (ఆంధ్రజ్యోతి) : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం తిరుమల తిరుపతి దేవస్థానం తరఫున స్వామివారికి అదనపు ఈవో వెంకయ్యచౌదరి పట్టువస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సతీసమేతంగా విచ్చేసిన ఆయనకు పూజారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వయంభువులను దర్శించుకొని ప్రత్యేకపూజల్లో పాల్గొన్నారు. ఆలయ ముఖమండపంలో వేదఆశీర్వచనం అనంతరం ఆలయ ఈవో భాస్కర్‌రావు లడ్డూప్రసాదం, స్వామివారి చిత్రపటం సమర్పించగా వారి నుంచి స్వామివారి పట్టువస్త్రాలు అందుకున్నారు.



తితిదే అదనపు ఈవో వెంకయ్యచౌదరి దంపతుల నుంచి పట్టువస్త్రాలను అందుకుంటున్న ఈవో భాస్కర్‌రావు, అర్చక బృందం



● అన్నదానం

బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం కొనసాగుతోంది. కొండకింద లక్ష్మీపుష్కరిణి దగ్గర లోని దీక్షాపరుల మండలంలో అందుకు ఏర్పాట్లు చేశారు.

బ్రెయిన్ స్ట్రోక్‌తో డీవైఎఫ్ఐ నాయకుడు గణేశ్ మృతి



గణేష్(ఫైల్‌ఫొటో)

ఆలేరు, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన డీవైఎఫ్ఐ నాయకుడు భువనగిరి గణేష్(30) బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందాడు. ఐదు రోజుల కిందట అపస్మారకస్థితికి వెళ్లడంతో కుటుంబసభ్యులు హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. గణేష్‌కు ఏడాదిన్నర కిందటే వివాహమైంది. ఆయన మృతికి డీవైఎఫ్ఐ నాయకులు విచారం వ్యక్తం చేస్తూ కుటుంబసభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో మునిసిపల్ తాజా మాజీ చైర్మన్ వస్పరి శంకరయ్య, మాజీ జడ్పీటీసీ మంద లక్ష్మి, సీపీఎం నాయకులు జహంగీర్, కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, కల్లూరి మల్లేశం, మాటూరి బాలరాజు, పాండు, ఎక్బాల్, దూపటి వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

రైలు పట్టాలపై గుర్తుతెలియని వ్యక్తి ..

బీబీనగర్, మార్చి 3 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా బీబీనగర్ పగిడిపల్లి రైల్వేస్టేషన్ల మార్గమధ్యలో ఎగువ లేన్‌పై రైలు కింద పడి గుర్తుతెలియని వ్యక్తి సోమవారం మృతి చెందాడు. రైల్వే హెడ్‌కానిస్టేబుల్ కృష్ణారావు తెలిపిన వివరాల ప్రకారం సుమారు 355 ఏళ్ల వయసు గల గుర్తుతెలియని వ్యక్తి 227/13-15 నెంబర్ గల మైలురాయి వద్ద రైలు కిందపడి మృతి చెందాడు. స్టేషన్ మాస్టర్ ఇచ్చిన సమాచారంతో రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించారు. నల్లటి టీషర్టు, తెల్లని ప్యాంట్ ధరించి ఉన్నాడని, మృత దేహాన్ని భువనగిరి ఏరియా ఆసుపత్రిలోని మార్చురీలో భద్రపరచడం జరిగిందని రైల్వే హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు 9848222169, 8712568454 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి..



అజయ్‌రెడ్డి(ఫైల్)

బీబీనగర్, మార్చి 3 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా బీబీనగర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి చెందాడు. గ్రామానికి చెందిన సురకంటి అజయ్‌రెడ్డి(35) గడ్డి తెచ్చేందుకు గ్రామ సమీపంలోని వ్యవసాయ భూమి వద్దకు వెళ్లాడు. పొలం గట్టుపై గడ్డి కోస్తుండగా అదే ప్రదేశంలో పొలంలో తెగిపడిన విద్యుత్ వైరు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. సమీప రైతులు గుర్తించి కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పంచనామా నిర్వహించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అజయ్‌రెడ్డి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

30 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం

చింతపల్లి, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా చింతపల్లిలో అక్రమంగా నిల్వచేసిన 30 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని డీటీ రఘునందన్ సోమవారం స్వాధీనం చేసుకున్నారు. లబ్ధిదారులకు సక్రమంగా బియ్యాన్ని సరఫరా చేయాలని, లేకుంటే డీలర్లపై చర్యలు తీసుకుంటామని సూచించారు. స్వాధీనం చేసుకున్న 30 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పౌర సరఫరాల సంస్థ గిడ్డంగికి తరలించినట్లు తెలిపారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురు మృతి



ప్రభు, వైష్ణవి (ఫైల్‌ఫొటోలు)

నకిరేకల్, మార్చి 3 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా నకిరేకల్‌లోని తాటికల్ బైపాస్ రోడ్డులో సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. నకిరేకల్ సీఐ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా ఆత్మకూరు(ఎస్) మండలం తుమ్మలపెన్‌పహాడ్ గ్రామానికి చెందిన నల్లగొండ ప్రభు(30), తునుగుజ్జు వైష్ణవి(24) చెర్వుగట్టుకు వెళ్లి సూర్యాపేట వైపు బైక్‌పై వెళ్తున్నారు. నకిరేకల్ బైపాస్ రోడ్డులో సోమవారం తెల్లవారు జామున గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే వారు మృతి చెందారు. తుమ్మలపెన్‌పహాడ్ గ్రామానికి చెందిన వైష్ణవి సూర్యాపేట మండలం టేకుమట్ల గ్రామానికి చెందిన తునుగుజ్జ నరేష్ ఎనిమిదేళ్ల కిందట ప్రేమ వివాహం చేసుకున్నారు. వారికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. ఏడాది నుంచి భర్తతో వైష్ణవి దూరంగా ఉంటూ టేకుమట్ల గ్రామంలోనే ఉంటుంది. ఆదివారం ప్రభు, వైష్ణవి ఇద్దరు కలిసి ఒకే బైక్‌పై చెర్వుగట్టుకు వెళ్లి తిరిగి సూర్యాపేట వైపు వెళ్తున్న క్రమంలో గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. పోస్టుమార్టం నిమిత్తం నకిరేకల్ ఏరియాఆసుపత్రికి తరలించి అనంతరం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సీఐ రాజశేఖర్, ఎస్ఐ లచ్చిరెడ్డి తెలిపారు. గతంలో ప్రభుకు వేరే మహిళతో పెళ్లి అయి విడాకులు తీసుకున్నట్లు తెలిసింది.

దురాజ్‌పల్లి సమీపంలో సాఫ్ట్‌వేర్..

సూర్యాపేట, మార్చి 3(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందగా మరో వ్యక్తికి గాయా లయ్యాయి. ఈ సంఘటన సోమవారం సూర్యాపేట జిల్లా సూర్యాపేట మండలంలో జరిగింది. జిల్లా కేంద్రానికి చెందిన జూలకంటి అనిల్‌రెడ్డి(45) సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. సోమవారం సూర్యాపేట మండలం తిమ్మాపురం గ్రామానికి స్నేహితుడు వినోద్‌కుమార్‌తో కలిసి బైక్‌పై వస్తున్నాడు. దురాజ్‌పల్లి సమీపంలో అతివేగంగా వచ్చిన కారు అనిల్‌రెడ్డి బైక్‌ను వెనుక నుంచి ఢీకొట్టింది. ప్రమాదంలో అనిల్‌రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. బైకుపై వెనుక కూర్చున వినోద్‌కుమార్‌కు రెండు కాళ్లకు బలమైన గాయాలయ్యాయి. అనిల్‌రెడ్డి భార్య శైలాజారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఇబ్రహీంపట్నం వద్ద మర్రిగూడ వాసి



జంగయ్య(ఫైల్)

మర్రిగూడ, మార్చి 3 (ఆంధ్రజ్యోతి):హైదరాబాద్ సమీపంలోని ఇబ్రహీంపట్నం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో నల్లగొండ జిల్లా మర్రిగూడ మండల వాసి మృతి చెందాడు. మండలంలోని యరగండ్లపల్లి గ్రామానికి చెందిన మైలారపు జంగయ్య(29) ద్విచక్ర వాహనంపై భార్య పిల్లలతో కలిసి హైదరాబాద్‌కు సోమవారం వెళ్తున్నాడు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మం డలం గురునానక్ సమీపంలో మలుపు వద్ద ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో జంగయ్య అక్కడికక్కడే మృతి చెందగా అతడి భార్య పార్వతమ్మ, కుమార్తె స్వాతి, కుమారుడు రాజుకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారి పరిస్థితి ఆందోళకరంగా ఉన్నట్లు సమాచారం. జంగయ్య ప్రైవేట్ వాహన డ్రైవర్‌గా పనిచేస్తున్నాడని వారి బంధువులు తెలిపారు. జంగయ్య మృతితో గ్రామంలో విసాదఛాయలు అలుముకున్నాయి.

క్రైం పాయింట్ Crime point

అవమానించారని వ్యక్తి ఆత్మహత్య

సూర్యాపేట క్రైం, మార్చి 3 (ఆంధ్రజ్యోతి) : డబ్బుల చెల్లింపు విషయంలో దాడి చేసి అవమానించారని మనస్తాపంతో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా కేంద్రంలో సోమవారం ఆలస్యంగా వెలుగుచూసింది. ఎస్ఐ ఏడుకొండల్, మృతుడి భార్య తెలిపిన వివరాల ప్రకారం జిల్లా కేంద్రంలోని తాళ్లగడ్డకు చెందిన మరికంటి రాజు(51) సుతారి మేస్త్రీగా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అవసరాల నిమిత్తం కొన్నినెలల క్రితం తాళ్లగడ్డకు చెందిన ఓ వ్యక్తి వద్ద వ్యవసాయ భూమికి సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకం పెట్టి రూ.10 వేలు అప్పుగా తీసుకున్నాడు. ఆ డబ్బులకు సంబంధించి జనవరిలో రూ.6 వేలు చెల్లించాడు. ఇంకా అసలు రూ.4 వేలతో పాటు వడ్డీ చెల్లించాల్సి ఉంది. అయితే మృతుడు రాజు డబ్బులు చెల్లించడం లేదు. ఈ విషయమై అప్పు ఇచ్చిన వారు ఆదివారం సాయంత్రం రాజు ఇంటికి వెళ్లి డబ్బులు ఇవ్వాలని అడిగారు. ఆ సమయంలో ఇరువురి మధ్య స్వల్పతగాదా జరిగింది. ఆ సమయంలో రాజుపై డబ్బులు అప్పు ఇచ్చిన వారు దాడి చేయడంతో పాటు ఇష్టానుసారంగా దూషించారు. దీంతో మనస్తాపం చెంది జరిగిన అవమానాన్ని భరించలేకపోతున్నానని తాను ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడుతున్నానని హైదరాబాద్‌లోని కుమార్తెకు ఫోన్ చేసి చెప్పాడు. అనంతరం ఇంట్లోని ఉరేసుకుని ఆత్మహత్య పాల్పడ్డాడు. మృతుడి కుమార్తె వెంటనే జరిగిన విషయాన్ని బంధువుల గ్రామంలోని తల్లికి తెలపగా ఆమె సూర్యాపేటలోని ఇంటికి వచ్చి చూసే సరికి రాజు మృతి చెంది ఉన్నాడు. భర్త రాజు మృతికి కారణమైన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని మృతుడి భార్య ఉపేంద్ర పట్టణ పోలీసులకు ఫిర్యాదుచేసింది. ఆమె ఫిర్యాదు మేరకు పట్టణ ఎస్ఐ ఏడుకొండల్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చింతపల్లి మండలంలో వివాహిత...

చింతపల్లి, మార్చి 3 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలోని వెంకటేశ్వరనగర్(మాల్)లో సోమవారం మహిళ ఆత్మహత్యకు పాల్పడింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మర్రిగూడ మండలం అజిలాపూర్ గ్రామానికి చెందిన బాణాల వెంకటాచారి భార్య స్వాతి దంపతులకు ముగ్గురు సంతానం. ఐదేళ్లుగా వెంకటేశ్వరనగర్‌లో నివాసముంటూ జీవితం సాగిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. భర్త బంగారం వ్యాపారం చేస్తూ జీవితం కొనసాగిస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులతో జీవితం సాగుతోంది. సోమవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో స్వాతి ఇంట్లో ఉరేసుకుంది. స్వాతి పిల్లలు పాఠశాల నుంచి తిరిగి ఇంటికి వచ్చి చూడగానే తలుపు పెట్టడంతో స్థానికులకు సమాచారమిచ్చారు. ఇంటి పక్కనే ఉన్న వారు డోర్ తీసి వేలాడుతున్న స్వాతిని ఆస్పత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ విషయంపై పోలీసులను వివరణ కోరగా ఎలాంటి ఫిర్యాదు అందలేదని వారు తెలిపారు.

తనిఖీ చేస్తుండగానే పరార్



ఆర్ఐ భవాని ముందు నుంచే వెళ్తున్న ఇసుక ట్రాక్టర్

నార్కట్‌పల్లి, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): మూసీ వాగు నుంచి ట్రాక్టర్లలో అక్రమంగా ఇసుక లోడ్ చేస్తున్నారన్న సమాచారం మేరకు తనిఖీకి వెళ్లిన రెవెన్యూ సిబ్బంది కళ్లుగప్పి ఇసుక రవాణాదారులు ట్రాక్టర్లతో పరారయ్యారు. చివరికి పట్టుకున్న నాలుగు ట్రాక్టర్ డ్రైవర్ల నుంచి మొబైల్‌ఫోన్లు, ట్రాక్టర్ ఇంజన్ తాళాలను స్వాధీనం చేసుకుని పోలీసులకు అప్పగించారు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం అమ్మనబోలు మూసీవాగులో సోమవారం జరిగింది. మూసీ వాగు నుంచి కొన్నిరోజులుగా ఇసుక అక్రమ రవాణా సాగుతోంది. అడ్డూఅదుపు లేకుండా సాగుతున్న ఇసుక రవాణాపై పత్రికల్లో కథనాలు రావడంతో కొన్నిరోజులు అక్రమ రవాణాను నిలిపివేశారు. తిరిగి ఇసుక అక్రమ తరలింపును కొనసాగిస్తున్నారు. సోమవారం దాదాపు 20కి పైగా ట్రాక్టర్లు ఇసుకను లోడ్ చేసుకునేందుకు మూసీ వాగులోకి వెళ్లాయి. ఈ సమాచారం నార్కట్‌పల్లి తహసీల్దార్ ఎల్.వెంకటేశ్వర్‌రావుకు అందడంతో ఆయన ఆదేశాలతో ఆర్ఐ భవాని, మరో రెవెన్యూ సిబ్బందితో వాగు వద్దకు వెళ్లారు. విషయం తెలుసుకున్న కొంతమంది ట్రాక్టర్ డ్రైవర్లు వాగు నుంచి తోచిన దిక్కులో ట్రాక్టర్లతో పరారయ్యారు. అయితే ఇసుక లోడ్‌తో ఉన్న నాలుగు ట్రాక్టర్లను భవానీ పట్టుకుని తాళాలును తీసుకుని వేరే ట్రాక్టర్ల కోసం గాలిస్తూ వచ్చేసరికి పట్టుబడిన నాలుగు ట్రాక్టర్లతో ఇసుకాసురులు అక్కడి నుంచి పరారయ్యారు. వారి నుంచి స్వాధీనం చేసుకున్న మొబైల్‌ఫోన్లు, ట్రాక్టర్ ఇంజన్ల తాళాలను పోలీసులకు అప్పగించి సమాచారం ఇచ్చినట్లు తహసీల్దార్ వెంకటేశ్వర్‌రావు తెలిపారు. ఇదిలా ఉంటే ఇసుక అక్రమంగా తరలించడమే కాకుండా కొందరు యజమానులు తమ ట్రాక్టర్లకు నెంబర్ ప్లేట్ లేకుండా జాగ్రత్త పడుతున్నట్లు రెవెన్యూ సిబ్బంది తనిఖీలో గుర్తించారు. వాగులోకి ఇసుక లోడు కోసం వచ్చిన ట్రాక్టర్లలో చాలావాటికి నెంబరు ప్లేట్లు లేవని, ఎవరైనా ఫోన్‌లో వీడియో తీసినా ఫుటేజీల్లోనూ ఆధారాలతో దొరకకుండా జాగ్రత్తలు తీసుకుని తరలిస్తున్నట్లు గుర్తించారు.

40 టన్నుల ఇసుక డంప్ సీజ్

వలిగొండ, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా డంప్ చేసిన 40 టన్నుల ఇసుకను సోమవారం పోలీసులు సీజ్ చేశారు. యాదాద్రి జిల్లా వలిగొండ ఎస్ఐ యుగేందర్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం వేములకొండ గ్రామ మూసీ వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలించి డంప్ చేసిన 40 టన్నుల ఇసుకను సీజ్ చేసి సదరు వ్యక్తి ఏర్పుల యాదయ్యపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

అనుమానంతో భార్యపై దాడి

చికిత్స పొందుతూ మృతి. కేసు నమోదు



మహేశ్వరి(ఫైల్)

తిప్పర్తి, మార్చి 3 (ఆంధ్రజ్యోతి) : అనుమానంతో భర్త దాడి చేసిన ఘటనలో చికిత్స పొందుతూ భార్య మృతి చెందింది. ఈ ఘటన నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలం సర్వారం గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఐదేళ్ల కిందట సర్వారం గ్రామానికి చెందిన మహేశ్వరి(23)ని శాలిగౌరారం మండలం బండకిందిగూడెం గ్రామానికి చెందిన బండారి శ్రీకాంత్ ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. వారికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఈ క్రమంలో గత ఏడాది నుంచి మహేశ్వరిని శ్రీకాంత్ అనుమానిస్తూ వేధింపులకు పాల్పడేవాడు. పలుదఫాలుగా భార్యతో గొడవపడుతుండడంతో పెద్దమనుషుల సమక్షంలో పంచాయితీ నిర్వహించి ఒక ఏడాది నుంచి వారి కాపురాన్ని సర్వారం గ్రామానికి మార్చారు. అయినప్పటికీ భర్త శ్రీకాంత్ భార్యతో గొడవ పడుతుండేవాడు. ఈ నెల 1వ తేదీన మధ్యాహ్నం భార్యతో గొడవపడి దాడి చేశాడు. ఈ దాడిలో భార్య తలకు, ఛాతిపై తీవ్రంగా గాయాలవడంతో చుట్టుపక్కల వారు గమనించి చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్సనిమిత్తం నల్లగొండ పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఆ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి 11 గంటల తర్వాత మృతి చెందినట్లు ఎస్ఐ బీ సాయిప్రశాంత్ తెలిపారు. మహేశ్వరి తల్లి మైనం లింగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

హాలియాలో పట్టపగలు దొంగల బీభత్సం



ఆధారాలు సేకరిస్తున్న క్లూస్ టీం

హాలియా, మార్చి 3 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా హాలియా మునిసిపాలిటీలో సోమవారం దొంగల పట్టపగలే బీభత్సం సృష్టించారు. సాయిప్రతాప్ నగర్‌లో మూడు ఇళ్లలో బంగారం, వెండి ఆభరణాలు, నగదును చోరీ చేశారు. ఎస్ఐ సతీష్‌రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో వీరయ్యనగర్‌లో నివాసముంటున్న రిటైర్డ్ వెటర్నరీ ఉద్యోగి తుమ్మురుకోటి రామలింగయ్య ఇంట్లో ఎవరూ లేనిసమయంలో ఇంటి తలుపు పగలకొట్టి సుమారు 47.5 గ్రాముల బంగారు గొలుసు, ఉంగరాలను చోరీ చేశారు. అదే ఇంటిపైన ఉన్న శాగం వెంకటేశ్వర్‌రెడ్డి ఇంట్లో 15తులాల వెండి పట్టాలను, రూ.10వేల నగదును చోరీచేశారు. ఇంటి పక్కన ఉన్న అలుగుబెల్లి ఇంద్రారెడ్డి ఇంట్లోకి వెళ్లేందుకు విఫలయత్నం చేసినట్లు ఎస్ఐ తెలిపారు. బాధితులు పోలీసులకు సమాచారం అందించడంతో వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని నల్లగొండ నుంచి క్లూస్ టీంను రంగంలోకి దించి దర్యాప్తు చేస్తున్నారు. బాధితులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొన్ని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సతీష్‌రెడ్డి తెలిపారు.


నడుస్తున్న కారులో మంటలు..



కారులోంచి ఎగిసి పడుతున్న మంటలు

తుర్కపల్లి, మార్చి 3 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం భువనగిరి- గజ్వేల్ రహదారిపై వాసాలమర్రి గ్రామంలో సోమవారం కారు దగ్ధమైంది. ఈ ఘటనలో ఐదుగురు ప్రమాదం నుంచి బయటపడ్డారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం సిద్ధిపేట జిల్లాకు చెందిన ఐదుగురు కుటుంబ సభ్యులు కారులో బయలుదేరారు. కొమరవెల్లి మల్లిఖార్జునస్వామిని దర్శనం చేసుకున్న అనంతరం జగదేవ్‌పూర్ మీదుగా దైవదర్శనం కోసం యాదగిరిగుట్ట దేవస్థానానికి బయలుదేరారు. వాసాలమర్రి శివారు ప్రాంతానికి రాగానే కారు ఇంజన్‌లో నుంచి పొగలు రావడాన్ని గమనించిన డ్రైవర్ అప్రమత్తమై కుటుంబ సభ్యులను కిందికి దించాడు. వారు చూస్తుండగానే కారు ముందు భాగంలో మంటలు ఎగిసిపడుతుండడం గమనించి మంటలు ఆర్పి భువనగిరి అగ్నిమాపక సిబ్బందికి సమాచారమిచ్చారు. సంఘటనా స్థలానికి చేరుకొని వారు పూర్తిగా మంటలు ఆర్పివేశారు. కాగా కారు సీఎన్‌జీతో నడుపుతున్నట్లు తెలిపారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు



అచ్చయ్య

భువనగిరి రూరల్, మార్చి 3 (ఆంధ్రజ్యోతి) : తన కుమార్తె ఇంటికి వచ్చి ఓ తండ్రి అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. యాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరి రూరల్ ఎస్‌హెచ్‌వో వీ సంతోష్‌కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. భువనగిరి మండలం నమాత్‌పల్లి గ్రామంలో ఈ నెల 1న పబ్బతి అఖిల ఇంటిలో బాలమ్మ పండుగకు భూదాన్‌పోచంపల్లి మండలం పెద్దగూడెం గ్రామానికి చెందిన వంటెద్దు అచ్చయ్య వచ్చాడు. అయితే ఆదివారం సాయంత్రం అతడిని మండలంలోని నందనం నుంచి భువనగిరికి పోయే ఆటోలో ఎక్కించారు. అయితే సోమవారం వరకూ ఇంటికి చేరుకోలేదు. దీంతో బంధువుల ఇంట్లో, చుట్టుముట్టు పరిసరా ప్రాంతాలు వెతికినా ఆచూకీ లభ్యం కాకపోవడంతో సోమవారం అతడి కుమార్తె పబ్బతి అఖిల ఫిర్యాదు మేరకు అదృశ్యం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌హెచ్‌వో సంతోష్‌కుమార్ తెలిపారు. అచ్చయ్య ఎత్తు 5.8అడుగులు, కొంచం మతిస్తిమితం లేదని కొంచం కుంటిగా నడుస్తాడని ఫిర్యాదులో ఆమె పేర్కొన్నట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు.

తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి గాయాలు

ఆత్మకూరు(ఎస్), మార్చి 3 (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా ఆత్మకూరు(ఎస్) మండలంలోని పాతర్లపహాడ్ గ్రామంలో తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి గాయాలయ్యాయి. గ్రామానికి చెందిన బత్తుల రమేష్ సోమవారం ఉదయం తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారిపడటంతో తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు సూర్యాపేట ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. రమేష్‌ను గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు పరామర్శించి, మాట్లాడుతూ గీత కార్మికుడిని ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు అబ్బగాని బిక్షం, జనార్ధన్ పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

పీఆర్టీయూకే పట్టం

(5వ పేజీ తరువాయి)

ఎలిమినేట్ చేయగా 15వ రౌండ్‌లో బీసీ నినాదంతో బరిలో నిలిచిన సుందర్ రాజు, 16వ రౌండ్‌లో బీజేపీ అభ్యర్థి సర్వోత్తమ్‌రెడ్డి, 17లో పూల రవీందర్, 18వ రౌండ్లో కీలక అభ్యర్థిగా భావించిన హర్షవర్ధన్ ఎలిమినేట్ అయ్యారు. ఈ రౌండ్ తర్వాత పీఆర్టీయూ అభ్యర్థి పింగిలి శ్రీపాల్‌రెడ్డికి 11,099 ఓట్లు వచ్చాయి. ఆ తరువాత బరిలో ఇద్దరే అభ్యర్థులు ఉండగా, యూటీఎఫ్ అభ్యర్థి నర్సిరెడ్డి ఎలిమినేషన్ 19వ రౌండ్‌లో కొనసాగింది. ఈ రౌండ్‌లో శ్రీపాల్‌రెడ్డికి 13,969 ఓట్లు దక్కడంతో ఆయను గెలుపొందినట్టు రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి ప్రకటించారు.



ధ్రువీకరణ పత్రంతో పింగిలి శ్రీపాల్‌రెడ్డి

సుందర్‌రాజ్ ఎలిమినేషన్ తర్వాత కూడా శ్రీపాల్‌దే పైచేయి

ఎలిమినేషన్‌లో 15వ రౌండ్ పూర్తయ్యాక 14మంది అభ్యర్థులు బరినుంచి నిష్క్రమించారు. 15వ రౌండ్ వరకు 2,141 ఓట్లున్న సుందర్‌రాజ్‌ను ఈ రౌండ్‌లో ఎలిమినేట్ చేసి కౌంటింగ్ కొనసాగించారు. ఈ రౌండ్ పూర్తయ్యాక కూడా పీఆర్టీయూ అభ్యర్థి పింగిలి శ్రీపాల్‌రెడ్డిదే ఆధిక్యత కొనసాగింది. ఆయనకు 6,916 ఓట్లు రాగా, యూటీఎఫ్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డికి 5,205 ఓట్లు, గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డికి 4,799 ఓట్లు, పూలరవీందర్‌కు 3,617 ఓట్లు, పులి సర్వోత్తంరెడ్డికి 2,645 ఓట్లు వచ్చాయి. ఈ రౌండ్ తర్వాత కూడా కోటా ఓటు తేలకపోవడంతో 16వ రౌండ్‌లో బీజేపీ అభ్యర్థి పులి సర్వోత్తంరెడ్డిని ఎలిమినేట్ చేసి ఆయనకు వచ్చిన ఓట్లలో ద్వితీయ ప్రాధాన్య ఓట్లను లెక్కించడం ప్రారంభించారు.

కనిపించని బీసీ ప్రభావం

ప్రభావం చూపలేకపోయిన బీసీ, బహుజన ఐక్యతా వాదం ఈ ఎన్నికలో గతానికి భిన్నంగా బీసీ, బహుజన ఐక్యత నినాదం బలంగా ప్రచారం సాగినా ఓట్లను రాబట్టలేకపోయింది. ఈ వాదంతో పోటీలో నిలిచిన మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, మరో అభ్యర్థి ఎస్.సుందర్‌రాజ్ ఆశించిన ఓట్లు సాధించలేకపోయారు. ఈ వాదనతో వీరికి అండగా నిలవడమే కాకుండా, రాష్ట్ర రాజకీయాల మలుపునకు ఈ ఎన్నికలు సూచికగా ఉంటాయని బీసీ మేధావులు, సంఘాల నాయకులు విస్తృతంగా ప్రచారం చేసినా ఉపాధ్యాయ ఓటర్లను ఆకర్షించలేకపోయారు. రాష్ట్రంలో కులగణన సర్వేపై రాజకీయం రగులుకున్న సందర్భంలోనే ఈ ఎన్నికలు రావడం, ఇద్దరు అభ్యర్థులు ఇదే వాదనతో పోటీ చేయడంతో అందరి దృష్టి ఈ ఎన్నికపై నిలిచింది. అందరి అంచనాలు తలకిందులు చేస్తూ ఉపాధ్యాయవర్గాలు మాత్రం ఈ వాదాన్ని తేలిగ్గా తీసుకున్నట్లు ఫలితాలు చెబుతున్నాయి. ఈ వాదనతో బరిలో దిగిన పూలరవీందర్ నాలుగోస్థానంలో, సుందర్‌రాజ్ ఆరో స్థానంలో నిలిచారు. బీసీ వాదాన్ని బలంగా చాటేందుకు ఈ ఎన్నిక మలుపు అవుతుందని భావించిన ఆ సంఘాలకు, సంఘాల నాయకులకు ఈ ఎన్నికలు నిరాశను మిగిల్చాయి. ఎప్పటిలాగానే బీజేపీ మినహా ఇతర రాజకీయ పార్టీలు ఈ ఎన్నికలకు దూరంగా ఉండడంతో ఇది పూర్తిగా ఉపాధ్యాయ సంఘాల మధ్య పోటీగానే కొనసాగింది. ఉపాధ్యాయులు సైతం సంఘాలకు, వారి సమస్యలకే పరిమితయ్యారే తప్ప ఈ ఎన్నికల్లో రాజకీయపరమైన ప్రాధాన్యం ఇవ్వని విషయం ఫలితాలతో తెలుతోంది. నియోజకవర్గంలో మొదటి నుంచి కొనసాగుతున్న ఒరవడికి అనుగుణంగానే ఫలితం ట్రెండ్ కొనసాగింది. మొదటి ఎన్నికల్లో వామపక్ష ఉపాధ్యాయసంఘాల అభ్యర్థిగా చుక్కా రామయ్య గెలిస్తే, రెండో ఎన్నికలో పీఆర్టీయూ అభ్యర్థిగా పూల రవీందర్ గెలుపొందారు. మూడో ఎన్నికలో వామపక్ష సంఘం యూటీఎఫ్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి గెలుపొందగా, ప్రస్తుత నాలుగో ఎన్నికలో పీఆర్టీయూ అభ్యర్థి పింగిలి శ్రీపాల్‌రెడ్డి విజయం సాధించారు. ఈ ఎన్నికలో పూల రవీందర్ బలమైన అభ్యర్థిగా నిలుస్తారని భావించినా ఆశించిన స్థాయిలో ఉపాధ్యాయవర్గాలను ఆయన ఆకట్టుకోలేకపోయారు. ఎమ్మెల్సీగా పీఆర్టీయూ అభ్యర్థి పింగళి శ్రీపాల్‌రెడ్డి గెలుపొందడంతో ఆ సంఘం నాయకులు సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు మోహన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



అభినందనల వెల్లువ



విజయసంకేతం చూపుతున్న పీఆర్టీయూ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి , సంఘం నాయకులు మోహన్‌రెడ్డి

బీజేపీ అభ్యర్థి ఎలిమినేషన్‌లో 548 ఇన్‌వ్యాలీడ్

బీజేపీ అభ్యర్థి పులి సర్వోత్తంరెడ్డిని ఎలిమినేట్ చేసిన తర్వాత చేపట్టిన 16వ రౌండ్‌లో ఆయన మొదటి ప్రాధాన్య బ్యాలెట్లలో 548 ఓట్లు ఇన్‌వ్యాలీడ్ అయ్యాయి. ఈ రౌండ్ ముగిసేసరికి రెండో ప్రాధాన్యంలో మొత్తం 1,007 ఓట్లు పరిగణనలోకి రాకపోవడం గమనార్హం. ఈ రౌండ్‌లో శ్రీపాల్‌రెడ్డికి 757 ఓట్లు రాగా, మొత్తం 7,673 ఓట్లతో ఆధిక్యత చాటారు. హర్షవర్ధన్‌రెడ్డికి 510 ఓట్లు కలవగా, యూటీఎఫ్ అభ్యర్థి నర్సిరెడ్డికి 455 ఓట్లు, పూల రవీందర్‌కు 375 ఓట్లు కలిశాయి. ఈ రౌండ్ ముగిశాక శ్రీపాల్‌రెడ్డి 7,673 ఓట్లతో మొదటి స్థానంలో ఉండగా, 5,660 ఓట్లతో నర్సిరెడ్డి రెండో స్థానంలో, 5,309 ఓట్లతో హర్షవర్ధన్‌రెడ్డి మూడోస్థానంలో నిలిచారు. పూల రవీందర్ 3,992 ఓట్లతో నాలుగోస్థానానికి పరిమితమయ్యారు. 17వ రౌండ్‌లో పూల రవీందర్ ఎలిమినేషన్ కొనసాగింది. ఈ రౌండ్‌లో 1,131 ద్వితీయ ప్రాధాన్య లెక్కలోకి రాకుండాపోయాయి. ఈ రౌండ్‌లో శ్రీపాల్‌కు 1,348, నర్సిరెడ్డికి 788, హర్షవర్ధన్‌కు 725 ఓట్లు వచ్చాయి. ఈ రౌండ్ అనంతరం శ్రీపాల్ 9,021 ఓట్లతో తొలి స్థానంలో, నర్సిరెడ్డి 6,448 ఓట్లతో రెండో స్థానంలో, హర్షవర్ధన్ 6,034 ఓట్లతో తృతీయ స్థానంలో నిలిచారు. అనంతరం 18వ రౌండ్ హర్షవర్ధన్ ఎలిమినేషన్ కొనసాగింది. ఈ రౌండ్‌లో 1,956 ఓట్లు ఇన్‌వ్యాలీడ్ అయ్యాయి. ఈ రౌండ్‌లో శ్రీపాల్‌కు 2,078, నర్సిరెడ్డికి 2000 ఓట్లు వచ్చాయి. మొత్తంగా 11,099 ఓట్లతో ప్రథమస్థానంలో శ్రీపాల్, 8,448 ఓట్లతో నర్సిరెడ్డి ద్వితీయ స్థానంలో నిలిచారు. చివరికి బరిలో ఇద్దరు అభ్యర్థులే ఉన్నా, కోటా ఓటు ఎవ్వరికీ రాకపోడంతో 19వ రౌండ్‌లో నర్సిరెడ్డి ఎలిమినేషన్ కొనసాగింది. ఈ రౌండ్‌లో 5,578 ఓట్లు ఇన్‌వ్యాలీడ్ అయ్యాయి. ఈ రౌండ్‌లో శ్రీపాల్‌రెడ్డికి 2,870 ఓట్లు రాగా, మొత్తం 13,969 ఓట్లతో ఆయన కోటా ఓటును మించారు. దీంతో పింగిలి శ్రీపాల్‌రెడ్డి విజయం సాధించినట్టు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు.

మొదటి ప్రాధాన్యం నుంచి...

నల్లగొండ-ఖమ్మం-వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీ స్థానంలో మొదటి ప్రాధాన్య ఓట్లలో పీఆర్టీయూ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి అత్యధికంగా 6,035 ఓట్లు సాధించారు. ఆయన తరువాతి స్థానంలో సిట్టింగ్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి 4,820 ఓట్లతో రెండోస్థానంలో ఉండగా, టీపీఆర్టీయూ అభ్యర్థి గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి 4,437 ఓట్లతో తృతీయ స్థానంలో, బీసీ, బహుజన నినాదంతో బరిలో దిగిన పూల రవీందర్ 3,115 ఓట్లతో నాలుగో స్థానంలో నిలిచారు. బీజేపీ అభ్యర్థిగా బరిలో ఉన్న పులి సర్వోత్తంరెడ్డి 2,289 ఓట్లతో ఐదో స్థానంలో బీసీ నినాదంతో బరిలో దిగిన ఎస్.సుందర్‌రాజ్ 2,040 ఓట్లతో ఆరో స్థానానికి పరిమతమయ్యారు. మిగిలిన 13 మంది అభ్యర్థులకు నామమాత్రంగా ఓట్లు వచ్చాయి. అయితే మొదటి ప్రాధాన్యంలో ఎవరికీ కోటా ఓటు రాకపోవడంతో ఎలిమినేషన్ పద్ధతిలో ద్వితీయ ప్రాధాన్య ఓట్ల లెక్కింపు చేపట్టారు. కోటా ఓటు ఎవరికీ రాకపోవడంతో అవరోహణ క్రమంలో (అతి తక్కువ ఓట్లు వచ్చిన అభ్యర్థులను క్రమంగా) ఎలిమినేట్ చేస్తూ, ద్వితీయ ప్రాధాన్య ఓట్లను కలుపుతూ లెక్కింపు కొనసాగించారు.

494 చెల్లని ఓట్లు

నల్లగొండ, మార్చి 3 (ఆంధ్రజ్యోతిప్రతినిధి): ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్లలోనూ చెల్లని ఓట్లు నమోదవడం ఆశ్చర్యపరుస్తోంది. ఉద్దేశ్యపూర్వకంగానే ఉపాధ్యాయ ఓటర్లలో కొందరు వారి ఓటును చెల్లకుండా వేసినట్లు అభిప్రాయపడుతున్నారు. ఎవరికీ వేయడం ఇష్టంలేక, రెండో ప్రాధాన్య ఓటు ఇవ్వడం నచ్చకపోవడం, తికమకకు గురై కొందరు ఓటేయడం తదితర కారణాలతో మొదటి ప్రాధాన్యఓట్లలో 494ఓట్లు చెల్లనివి ఉన్నాయి. ద్వితీయ ప్రాధాన్య ఓట్లలో ఈ సంఖ్య ఎక్కువగా వచ్చింది. 13వ రౌండ్ వరకు వచ్చేసరికి 81ఓట్లు ద్వితీయ ప్రాధాన్యం వేయకుండానే విడిచిపెట్టారు. 14వ రౌండ్‌కు వచ్చేసరికి అది కాస్తా 150 ఓట్లకు చేరింది. 15 వ రౌండ్‌లో సుందర్‌రాజ్ ఎలిమినేషన్ తర్వాత 450ఓట్లు ద్వితీయ ప్రాధాన్యం లేకుండా పోయాయి. ఆ తర్వాత బీజేపీ అభ్యర్థి సర్వోత్తంరెడ్డి ఎలిమినేషన్ తర్వాత 1,007 ఓట్లలో ద్వితీయ ప్రాధాన్యం ఓట్లు లేవు. ఆ తర్వాత రవీందర్ ఎలిమినేషన్ రౌండ్ ముగిసేసరికి మొత్తం 2,138 ఓట్లలో ద్వితీయ ప్రాధాన్య ఓట్లు లేవు. మొత్తంగా 19 రౌండ్లు ముగిసేసరి కి 9672 ఓట్లలో ద్వితీయ ప్రాధాన్య ఓటును టీచర్లు కేటాయించకుండా వదిలేశారు.



కౌంటింగ్ నిర్వహిస్తున్న సిబ్బంది

13 మంది అభ్యర్థుల ఎలిమినేషన్ తర్వాత కూడా..

ఎలిమినేషన్ ప్రక్రియ మొదలు పెట్టాక అవరోహణ క్రమంలో ఒక్కో అభ్యర్థిని ఎలిమినేట్ చేస్తూ వారి బ్యాలెట్లలో ద్వితీయ ప్రాధాన్య ఓట్లను పోటీలో ఉన్న మిగిలిన అభ్యర్థులకు కలుపుతూ లెక్కింపు కొనసాగించారు. మొత్తం 19 మంది అభ్యర్థుల్లో అతి తక్కువ ఓట్లు వచ్చిన 13 మంది అభ్యర్థులను 14వ రౌండ్‌కు వచ్చేసరికి ఎలిమినేట్ చేశారు. 14వ రౌండ్ ముగిశాక, ద్వితీయ ప్రాధాన్య ఓట్లను కలిపాక కూడా పీఆర్టీయూ అభ్యర్థి పింగలి శ్రీపాల్‌రెడ్డి 6,165 ఓట్లతో ఆధిక్యంలో ఉండగా, ఆయన తర్వాత యూటీఎఫ్ అభ్యర్థి నర్సిరెడ్డి 4,946 ఓట్లతో రెండోస్థానంలో, టీపీఆర్టీయూ అభ్యర్థి గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి 4,596 ఓట్లతో మూడోస్థానంలో ఉన్నారు. పూలరవీందర్ 3,249 ఓట్లతో నాలుగోస్థానంలో, బీజేపీ అభ్యర్థి పులి సర్వోత్తంరెడ్డి 2,394 ఓట్లతో ఐదో స్థానంలో ఉండగా, బీసీ నినాదంతో బరిలో నిలిచిన మరో అభ్యర్థి సుందర్‌రాజ్ 2,141 ఓట్లతో ఆరో స్థానంలో నిలిచారు. ఈ రౌండ్లు ముగిసేసరికి ద్వితీయ ప్రాధాన్యంలో 150 ఓట్లు ఇన్‌వ్యాలీడ్ అయ్యాయి.



బాక్సులను తీసుకెళ్తున్న ఎన్నికల సిబ్బంది

2019 ఎమ్మెల్సీ ఎన్నికలో ఇలా...

అభ్యర్థిపేరు	రౌండ్-1	2	3	వచ్చినఓట్లు	ఎలిమినేషన్ తర్వాత
అలుగుబెల్లి నర్సిరెడ్డి	3566	3358	2052	8976	9021
ఏలె చంద్రమోహన్	81	120	144	345	354
దుర్గం సూరయ్య	02	17	13	32	-
పారేపల్లి సురేష్	44	06	05	55	-
పులి సరోత్తమ్‌రెడ్డి	339	552	982	1873	1883
పూల రవీందర్	2547	2429	1303	6279	6292
సంగాని మల్లేశ్వర్	50	106	104	260	269
లింగిడి వెంకటేశ్వర్లు	08	04	01	13	194
తాటికొండ వెంకటరాజయ్య	36	80	78	194	14

స్వల్పంగా పెరిగిన శంభులింగేశ్వరస్వామి ఆదాయం

● మేళ్లచెర్వు శివాలయం హుండీ ఆదాయం రూ.39 లక్షలు

మేళ్లచెర్వు, మార్చి3 (ఆంధ్రజ్యోతి): గత సంవత్సరం కంటే రూ.64,238 మాత్రమే స్వలంగా శంభులింగేశ్వరస్వామి వారికి ఆదాయం పెరిగింది. మండల కేంద్రంలోని ఇష్టకామేశ్వర సమేత స్వయంభు శంభులింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం అర్థరాత్రి ముగియడంతో సోమవారం ఆలయ ప్రాంగణంలో దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ భాస్కర్ పర్యవేక్షణలో స్వామి వారి హుండీలను మహిళా వలంటీర్లు హుండీలు తెరిచి లెక్కించగా, స్వామి వారి హుండీల ద్వారా రూ.8,79,634 ఆదాయం వచ్చిందని, స్వామి వారి వివిధ సేవా టిక్కెట్లు, తైబజారు వేలం ద్వారా రూ.30,74,493 ఆదాయం కాగా మొత్తం 39,54,127 ఐదు రోజుల జాతర సందర్భంగా వచ్చిందని ఆలయ ఈవో కొండారెడ్డి తెలిపారు.



పవళింపు సేవ నిర్వహిస్తున్న అర్చకులు

కన్నుల పండువగా స్వామివారి పవళింపు సేవ

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ముగింపులో భాగంగా ఆదివారం రాత్రి ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూలతో అలంకరించిన మండపంపై స్వామి వారి ఉత్సవ విగ్రహాలను అధిష్ఠింపజేసి అర్చక స్వాములు స్వామి వారి పవళింపు సేవను వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శాగంరెడ్డి, శంబిరెడ్డి, కమిటీ సభ్యులు, నర్సింహారావు, శ్రీనివాసరావు, గోవిందరెడ్డి, నాగిరెడ్డి, వెంకటేశ్వర్లుతో పాటు గ్రామపెద్దలు భాస్కర్‌రెడ్డి, శాగంరెడ్డి గోవిందరెడ్డి, కె. సుబ్రహ్మణ్యం, పోలిరెడ్డి, ప్రసాదరావు, ఆలయ అర్చకులు, కొంకపాక విష్ణు వర్ధన్ శర్మ, ధనుంజయశర్మ, అర్చక సిబ్బంది, మేళ్లచెర్వు మహిళా భక్త బృందం, ఆలయ సిబ్బంది, కొండారెడ్డి, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

ఇక్కడ.. మంచినీరు మితంగా తాగాలి

● మిర్యాలగూడ గ్రంథాలయంలోని వాటర్ ఫిల్టర్ వద్ద రాసి ఉంచిన నిర్వాహకులు ● లైబ్రరీ ఎదుట పాఠకుల నిరసన

మిర్యాలగూడ టౌన్, మార్చి 3(ఆంధ్రజ్యోతి): మంచి నీరు మితంగా తాగాలని నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని ఎన్నెస్పీ క్యాంపులోని గ్రంథాలయంలో రాసి ఉంచడంతో పాఠకులు లైబ్రేరి ఎదుట సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్తిస్థాయి కాకుండా ఇన్‌చార్జి లైబ్రేరియన్‌లను నియమించడంలో పర్యవేక్షణ కొరవడిందన్నారు. గ్రంథాలయంలో వసతులు సమకూర్చాలని కోరారు. సమయ పాలన లేదని, అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంచడం లేదన్నారు. ఒకే ఒక్క వాష్‌రూమ్‌తో ఇబ్బంది అవుతుందన్నారు. ఇంటర్నెట్ సదుపాయం కల్పించడంలో నిర్లక్ష్యంగా ఉంటున్నారన్నారు. తాగునీరు అందుబాటులో లేదని, మితంగా మంచి నీరు తాగాలని వాటర్ ఫిల్టర్ వద్ద రాసి పెట్టినట్లు తెలిపారు. సమ స్యలను జిల్లా సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు. రెగ్యులర్ లైబ్రేరియన్‌ను నియమించడంతో పాటు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న జిల్లా సెక్రటరీని బదిలీ చేయాలని కోరుతూ కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యేకు లేఖ రాసినట్లు తెలిపారు. కార్యక్రమంలో రమావత్ శ్రీను, చంద్రశేఖర్, బాలు, శివ, సత్యం, వెంకటేష్, నవీన్, సర్వేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





నిరసన తెలుపుతున్న పాఠకులు, నిర్వాహకులు ఏర్పాటు చేసిన బోర్డు

'అందాల పోటీలను అడ్డుకుంటాం'

ఆలేరు రూరల్, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ వేదికగా ఈ నెల 8న జరిగే అందాల పోటీలను అడ్డుకుంటామని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్. సీత హెచ్చరించారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాకలో సోమవారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. మహిళలను అంగడి సరుకుగా చేసి అందాల పోటీల పేరుతో నిర్వహించే మార్కెట్ మాయాజాలాన్ని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. పితృస్వామ్య భావజాల సమాజంలో మహిళలు నిత్యం అణిచివేతకు, హింసకు గురవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం నిర్మల, మంజుల, కిష్టమ్మ, లక్ష్మి, యాదమ్మ, జ్యోతి, లావణ్య, పుష్ప, రాజమ్మ, దేవమ్మ పాల్గొన్నారు.

తైక్వాండోలో విద్యార్థుల ప్రతిభ



పతకాలు సాధించిన విద్యార్థులు

దామరచర్ల, మార్చి 3(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో ఇటీవల నిర్వహించిన 13వ ఓపెన్ రాష్ట్ర స్థాయి ఇంటర్ స్కూల్స్ తైక్వాండో ఛాంపియన్‌షిప్-2025 పోటీల్లో నల్లగొండ జిల్లా దామరచర్ల మండల కేంద్రంలోని శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. అండర్-24కేజీ కేటగిరీలో గోలి దేవేంద్రనాద్ రజత పతకం, సబ్ జూనియర్ అండర్-21 కేజీల కేటగిరీలో కేశగోని జ్ఞానదీప్ కాంస్య పతకం, భండేల్లం అనిల్‌కుమార్ జోషి జూనియర్ అండర్-73కేజీల కేటగిరీలో రజత పతకం సాధించాడు. పతకాలు సాధించిన విద్యార్థులను దామరచర్ల సర్పంచ్ బంటు కిరణ్ అభినందించారు. విద్యార్థులు ఇలాంటి విజయాలు మరిన్ని సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

ఉపాధ్యాయులకే సమయపాలన లేదు

విద్యార్థులకు ఏం బోధిస్తారు?

● పైరవీలతో డిప్యూటేషన్లు ● ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే సామేలు

తుంగతుర్తి, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా తుంగతుర్తి గిరిజన సంక్షేమ బాలిక గురుకుల పాఠశాల ఉపాధ్యాయినిల తీరుపై తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడో వందల కిలోమీటర్ల దూరంలో పనిచేయాల్సిన వారు పైరవీలతో డిప్యూటేష న్లు చేయించుకుని ఇక్కడ పనిచేస్తున్నారని ఆరోపించారు. విద్యార్థినుల జీవితాలతో ఆడుకుంటున్నార ని ధ్వజమెత్తారు. సోమవారం ఉదయం 8 గంటలకు నిర్వహించే ప్రార్థన సమయానికి ఆయన సూ ర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని గురుకుల గిరిజన బాలికల పాఠశాలను తని ఖీ చేశారు. ఆ సమయంలో 36 మంది ఉపాధ్యాయినులు హాజరుకావాల్సి ఉండగా కేవలం ఐదుగురు మాత్రమే ఉండటంపై అసహనానికి గురయ్యారు. సమయ పాలన పాటించని ఉపాధ్యాయిను లు విద్యార్థినులకు ఏం బోధిస్తారంటూ ప్రశ్నించారు. పాఠశాల సక్రమంగా నిర్వహించాల్సిన ప్రిన్సిపాల్ అరుణ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ విధులకు రావడం లేదని గ్రహించామన్నారు. పాఠశాల పర్యవేక్షణ చేయాల్సిన ఆర్సీవో పాఠశాలకు వచ్చిన దాఖలాలు లేవన్నారు. ఎక్కడో వందల కిలోమీటర్ల దూరంలో విధులు నిర్వహించాల్సిన ప్రిన్సిపాల్ మరో ముగ్గురు ఉపాధ్యాయులు పైరవీలు చేసుకుని తమకు అనుకూలంగా ఉండేలా డిప్యుటేషన్ తెచ్చుకున్నట్టు తెలిపారు. గురుకుల పాఠశాల అపరిశుభ్రత విషయాన్ని సూర్యాపేట కలెక్టర్ తేజస్‌నంద లాల్ పవార్‌కు ఫొటోలతో సహా పంపించారు. పాఠశాల పరిస్థితిపై కలెక్టర్‌తో పాటు గురుకుల సొసైటీ ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లా డి పాఠశాల పరిస్థితిని వివరించారు. వెంటనే విచారణ జరిపించి విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న, మె నూ అమలు చేయని వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. సు మారు గంట సేపు పాఠశాలను తనిఖీ నిర్వహించగా, ఆ సమయంలో ప్రిన్సిపాల్ అరుణతో పాటు వైస్‌ప్రిన్సిపాల్‌తో కలిపి 31 మంది ఉపాధ్యాయులు హాజరు కాలేదు. ఇదిలా ఉండగా ప్రిన్సిపాల్‌తో పాటు 15 మంది ఉపాధ్యాయనులు, ఇద్దరు వంట సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పేర్కొన్నారు.



గురుకుల పాఠశాలలో హాజరు రిజిస్టర్ చూస్తున్న ఎమ్మెల్యే సామేలు

ముందుకు సాగని డిజిటల్ క్రాప్ సర్వే

సిగ్నల్ అందక, భూములు తెలియక డీలా
జిల్లా వ్యాప్తంగా 50శాతం సర్వేనే పూర్తి

డిజిటల్ క్రాప్ సర్వేలో ఏఈవోలు కష్టాలు పడుతున్నారు. సిగ్నల్స్ అందక ఫోన్లు మొరాయించడంతో ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. డిజిటల్ క్రాప్ సర్వే చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినప్పటికీ వాటిని నమోదు చేయడానికి ట్యాబ్‌లు ఇవ్వలేదు. దీంతో తమ సొంత ఫోన్లతోనే ఏఈవోలు క్రాప్ సర్వే చేయాల్సి వస్తోంది. దీంతో వ్యక్తిగత సమాచారం ట్రాప్ అవుతోందని ఆందోళన చెందుతున్నారు.

●యాదగిరిగుట్ట రూరల్, (ఆంధ్రజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లాలో 92మంది ఏఈవోలు ఉన్నారు. వీరందరూ 1.80లక్షల ఎకరాల భూమిని ఫిబ్రవరి ఐదో తేదీ నుంచి 28 వరకు సర్వే చేయాలని ప్రభుత్వ ఆదేశించినా ట్యాబ్‌లు ఇవ్వలేదు. గత ప్రభుత్వం 2015లో ఇచ్చిన ట్యాబ్‌లన్నీ మూలకు పడ్డాయి. దీంతో ఏఈవోలు తమ తమ సొంత ఫోన్ల ద్వారా డిజిటల్ క్రాప్ సర్వే చేస్తున్నారు. ఫీల్డ్‌కు వెళ్లి సర్వే చేస్తూ వివరాలు నమోదు చేస్తున్నారు. ఆ సమయంలో ఇతరుల నుంచి ఫోన్ వస్తే, అప్పటివరకు నమోదు చేసిన డాటా అంతా డిలీట్ అవుతోంది. తిరిగి డాటా నమోదు చేయడం పెద్ద తలనొప్పిగా మారింది. మరోవైపు కొన్ని గ్రామాల్లో సిగ్నల్స్ లేనందున ఫోన్లు మొరాయించడం ఇబ్బందిగా మారింది. సర్వే కోసం వెళ్లిన సమయంలో రైతులు అందుబాటులో లేకపోవడం, గ్రామంలో ఏ సర్వే నంబర్ ఎక్కక ఉందో తెలియక ఏఈవోలు ఇబ్బంది పడుతున్నారు.

గతంలో గ్రామాల్లో వీఆరోవ్వ, వీఆర్ఏలకు గ్రామాల్లోని భూములపై పూర్తి అవగాహన ఉండేది. ప్రస్తుతం ఆ వ్యవస్థ లేనందున భూములు తెలియక ఏఈవోలు తికమత పడుతున్నారు. భూములకు వద్దకు వెళ్లాలంటే సరైన బాటలు లేకపోవడం. చెట్ల పొదలు, గుట్టల్లో బైకులు వెళ్లకపోవడంతో నడచి వెళ్లాల్సి వస్తోంది. గుట్టలు, అడవి ప్రాంతాల్లో క్రూర జంతువుల భయం పొంచి ఉంది. మహిళలకు ద్విచక్ర వాహనాలు నడపడంలో అంతగా ప్రావీణ్యం లేకపోవడం, ఎండలు ఎక్కువగా ఉండటం, ఈ నేపథ్యంలో ఒంటరిగా ఫీల్డ్ మీదకు వెళ్లడం సాహసంగా సమారింది. ఓక సర్వే నంబరులో అందరు రైతులు ఉంటేనే సర్వే పూర్తవుతుంది. ఏ ఒక్క రైతు లేకపోయినా సర్వే ఆగిపోతుంది. ఇలా సర్వే ముందుకు సాగడం లేదు. ఇప్పటి వరకు సర్వే 50శాతం మాత్రమే పూర్తయింది.





యాదదిర భువనగిరి జిల్లాలో డిజిటల్ క్రాప్ సర్వే చేస్తున్న ఏఈవోలు

ఇబ్బందిగా మారింది



గ్రామాల్లో వీఆర్వో, వీఆర్ఏల లేనందున డిజిటల్ సర్వే తలనొప్పిగా మారింది. సర్వే నెంబర్లు ఎక్కడ ఉన్నాయో తెలియడం లేదు. . మహిళా ఏఈవోలకు రక్షణ కల్పించాలి.

● జెల్లా నరేష్, టీఏవీఏవీ సంఘం జిల్లా అధ్యక్షుడు

ఫోన్ సిగ్నల్స్ రావడం లేదు



డిజిటల్ క్రాప్ సర్వేకు ఒంటరిగా అడవుల్లోకి వెళ్లాలంటే భయంగా ఉంది. అడవుల నుంచి ఓ జంతువులు వచ్చి మీదపడుతుందోనని ఆందోళన ఉంది. అడవుల్లో ఫోన్ సిగల్స్ రానందున మరింత భయంగా ఉంది.

జెస్సీ, ఏఈవో

భూములను వెతకడం ఇబ్బందిగా ఉంది.



ట్రాప్ అవుతోందని ఆందోళనగా ఉంది. ప్రభుత్వం ట్యాబ్‌లు ఇవ్వనందున సొంత మొబైల్స్ ద్వారా సర్వే చేస్తున్నాం. దీంతో వ్యక్తిగత సమాచారం ట్రాప్ అవుతోందని ఆందోళన ఉంది. నూతన ట్యాబ్‌లు ఇస్తే బాగుంటుంది.

● వరన్, ఏఈవో

ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతా



సర్వే చేయడంలో ఏఈవోలకు కొన్ని సమస్యలు ఉండటం వాస్తవమే. ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తా.

● గోపాల్, జిల్లా వ్యవసాయాధికారి

తైక్వాండో పోటీల్లో బంగారు పతకాలు



తైక్వాండో పోటీల్లో పతకాలు సాధించిన బాలికలు

నల్లగొండ స్పోర్ట్స్, మార్చి 3(ఆంధ్రజ్యోతి): తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీల్లో గురుకుల విద్యార్థినులు ప్రతిభచాటారు. హైదరాబాద్‌లోని విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో 13వ ఓపెన్ రాష్ట్రస్థాయి ఇంటర్ స్కూల్ తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. మునుగోడు మండలంలోని మహాత్మాజ్యోతిరావుఫూలే పాఠశాలకు చెందిన బాలికలు తైక్వాండో పోటీల్లో ఇద్దరు బంగారు పతకాలు సాధించినట్లు కోచ్ అంబటి ప్రణీత్ తెలిపారు. అదే విధంగా నలుగురు వెండి పతకాలు, ఇద్దరు కాంస్య పతకాలు సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ప్రవీణ్‌కుమార్, ది తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యూనుస్ కమాల్ బాలికలను అభినందించారు.

రూ. 5.85 లక్షలకు కొబ్బరికాయల వేలం



కొబ్బరికాయ వేలంపాట కార్యక్రమంలో పాల్గొన్న కమిటీ సభ్యులు

నాంపల్లి, మార్చి 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని తుంగపాడు గౌరారం గ్రామంలో గల కొండపై వెలసిన లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 9 నుంచి 13వ తేదీ వరకు నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవాలయం వద్ద దేవాదాయశాఖ అధికారులు ఒక సంవత్సరానికి కొబ్బరికాయల అమ్మకానికి సోమవారం వేలంపాట నిర్వహించారు. ఈ వేలం పాటలో 16మంది పాల్గొనగా తుంగపాడుకు చెందిన కసిరెడ్డి శ్రీను రూ.5.85లక్షలకు వేలం పాడి కొబ్బరికాయల అమ్మకాన్ని దక్కించుకున్నట్లు దేవాలయ కార్యనిర్వహణ అధికారి జల్లెపల్లి జయరామయ్య తెలిపారు. కార్యక్రమంలో వట్టికోటి రవి, కొమ్ము బిక్షం, దండిగా నర్సింహ, కొండల్, దేవేందర్, ఆంజనేయులు, వెంకటయ్య, బిక్షం, కృష్ణారెడ్డి, తుంగపాడ్, గౌరారం గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి



ఉరుమడ్లలో సర్వేలో పాల్గొన్న సీపీఎం నాయకులు శంకరయ్య, జిట్ట నగేష్

చిట్యాలరూరల్, మార్చి 3(ఆంధ్రజ్యోతి): భూమిలేని పేదలకు ఇళ్ల స్థలాలను పంపిణీ చేయాలని సీపీఎం మండల కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య, జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ డిమాండ్ చేశారు. మండలంలోని ఉరుమడ్లలో సోమవారం ప్రజాసమస్యలపై సీపీఎం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో కొన్నేళ్ల క్రితం పేదల ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వం 5 ఎకరాల భూమిని కొనుగోలు చేసిందని తెలిపారు. నేటికి కూడా ఆ స్థలాలను పంపిణీ చేయకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఏళ్లు గడుస్తున్నా పేదలకు ఇళ్ల స్థలాల పట్టాలివ్వకపోవడంలో ఉన్న ఆంతర్యమేంటో చెప్పాలని వారు ప్రశ్నించారు. ఆ భూమిలో పల్లె ప్రకృతి వనం కింద చెట్లు నాటగా మిగిలిన భూమిలో గత ప్రభుత్వం 14మందికి పట్టాలు ఇచ్చి స్థలాలను చూపించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉరుమడ్లలో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలను పంపిణీ చేయాలని, లేనిచో ఆందోళన కార్యక్రమాలను చేపడతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండల నాయకుడు ఐతరాజు నర్సింహ, గ్రామశాఖ కార్యదర్శి బెలిజ మల్లయ్య, నాయకులు కురుపటి లింగయ్య, శ్రీను, కోరబోయిన వెంకటేష్, నర్సమ్మ, మారమ్మ, సునీత, రేణుక, మమత, లక్ష్మీ పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న లయన్స్ ఆసుపత్రి వైద్యులు

కేతేపల్లి, మార్చి 3(ఆంధ్రజ్యోతి): వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ కంటి ఆసుపత్రి డాక్టర్ బంగారు స్వాతి, క్రీస్తు మహిమ చర్చి పాస్టర్ గూడపూరి జానయ్య అన్నారు. మండలంలోని భీమారం గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట వారి సహకారంతో భీమారం క్రీస్తుమహిమ చర్చి ఆధ్వర్యంలో సోమవారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో గ్రామానికి చెందిన దాదాపు 200 మందికి కంటి పరీక్షలతో పాటు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షలు చేసిన వారికి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. వీరిలో 50 మందిని కంటి శస్త్ర చికిత్సల కోసం సూర్యాపేట లయన్స్ కంటి ఆసుపత్రికి తరలించారు. కార్యక్రమంలో లయన్స్ కంటి ఆసుపత్రి వైద్యులు బంగారు స్వాతి, క్రీస్తు మహిమ చర్చి పాస్టర్ గూడపూరి జానయ్య, చర్చి కమిటీ సభ్యులు కడెం ప్రభాకర్, కడెం పౌలు, తేజ, లత, మాధురి, ఆసుపత్రి సిబ్బంది ఈశ్వర్, వీరేంద్రాచారి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని చదువుకు మంత్రి ఆర్థిక సాయం

● ఫిజియోథెరపీ విద్యార్థినికి రూ.45వేలు అందజేత

నార్కట్‌పల్లి, మార్చి 3(ఆంధ్రజ్యోతి): పేద విద్యార్థుల విద్యాభ్యాసానికి సాయం చేయడంలో ముందుండే మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తాజాగా మరో విద్యార్థిని ఉన్నత చదువుకు ఆర్థికంగా అండగా నిలిచారు. ఫీజు నిమిత్తం రూ.45వేలు పంపగా నార్కట్‌పల్లి మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం ఆ విద్యార్థినికి అందజేశారు. నార్కట్‌పల్లి మండలంలోని నక్కలపల్లి గ్రామానికి చెందిన దుప్పెల్లి మేఘన అనే పేద విద్యార్థినికి కరీంనగర్‌లో ఫిజియోథెరపీ కోర్సులో సీటు వచ్చింది. కానీ ఆర్థిక స్థోమత లేక చదవలేననే దిగులుతో ఉన్న మేఘన కుటుంబ పరిస్థితిని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దృష్టికి కాంగ్రెస్ నాయకులు తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి నాలుగేళ్ల కోర్సుకు అయ్యే ఫీజును తానే భరిస్తానని హామీ ఇచ్చి మొదటి సంవత్సరం ఫీజు కింద రూ.45వేల చెక్కును సదరు విద్యార్థినికి మేఘనకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఊశయ్య, అక్కెనపల్లి మాజీ సర్పంచ్ మాదాసు చంద్రశేఖర్, ముద్దం నర్సింహ, దనుగుల వెంకట్, జిల్ల పృథ్వీరాజ్, గండికోట మధు, యాదయ్య, ఈద శ్రీను తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినికి చెక్కు అందజేస్తున్న బత్తుల ఊశయ్య, కాంగ్రెస్ నాయకులు

10న టెండర్ కం బహిరంగ వేలం

కనగల్, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దర్వేశిపురం స్టేజీ వద్ద గల రేణుకా ఎల్లమ్మ ఆలయం వద్ద ఏడాది కాలానికి గాను వివిధ వస్తువుల సేకరణ హక్కులను కల్పించడానికి ఈ నెల 10వ తేదీన టెండర్ కం బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ చీదేటి వెంకట్‌రెడ్డి, ఈవో జయరామయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తలనీలాలు, కొబ్బరిచిప్పలు, చీరలు, ఒడిబియ్యం సేకరించే హక్కులు, వాహనాలకు బొట్టు పెట్టే హక్కులను కల్పించేందుకు టెండర్ నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఆకలి తీరుస్తున్న 'అన్నపూర్ణ'

- రూ. 5 భోజనంతో బాటసారుల సంతృప్తి
- నీలగిరిలో రెండున్నరేళ్లుగా నడుస్తున్న అన్నపూర్ణ కేంద్రాలు
- హరే రామ హరే కృష్ణ, మునిసిపల్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహణ



క్లాక్‌టవర్‌లో అన్నపూర్ణ క్యాంటీన్ వద్ద భోజనం చేస్తున్న విద్యార్థులు



రామగిరి, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): అన్నార్తుల ఆకలి తీరుస్తోంది అన్నపూర్ణ కేంద్రాలు. వివిధ పనుల నిమిత్తం నల్లగొండ పట్టణానికి వచ్చే బాటసారులు, ప్రయాణికులు, మధ్యతరగతి వర్గాలకు కనీసం ఒక పూటైన కడుపు నింపాలన్న హరే రామ హరే కృష్ణ, మునిసిపల్ శాఖ సంకల్పించాయి. ఈ నేపథ్యంలో నీలగిరిలో మూడు ప్రాంతాల్లో రెండున్నరేళ్ల క్రితం అన్నపూర్ణ కేంద్రాలు ఏర్పాటు చేశారు. జిల్లా కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం, ఆసుపత్రుల అవసర నిమిత్తమై పేద, మధ్య తరగతి వర్గాలు ఎంతో మంది వస్తుంటారు. అయితే వీరు వందల రూపాయిలు కేటాయించి హోటల్లో భోజనం చేయలేక పస్తులు ఉండి ఇంటికి చేరుకున్న వారు ఎందరో ఉన్నారు. అలాంటి వారి అవసరాన్ని గుర్తించిన మునిసిపల్ శాఖ జిల్లా కేంద్రంలో రూ.5లకే భోజనం ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. హరే రామ హరే కృష్ణ సహకారంతో జిల్లా కేంద్రంలోని ప్రతీక్‌రెడ్డి కళాశాల వద్ద, గడియారం సెంటర్‌లో, ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో అన్నపూర్ణ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

800 మందికి భోజనం

జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఈ మూడు కేంద్రాల్లో 8 వందల మందికి భోజనం అందిస్తున్నారు. దీనికి వినియోగాదారుల నుంచి రూ.5 వసూలు చేస్తుండగా మునిసిపల్ శాఖ ఒక ప్లేటు భోజనానికి రూ.22 కేటాయిస్తోంది. ఈ లెక్క చొప్పున మునిసిపల్ శాఖ రోజుకు రూ.17,600 చొప్పున నెలకు రూ.5.28 కోట్లు వెచ్చిస్తోంది. ఇక మిగిలిన ఖర్చు హరే రామ హరే కృష్ణ సంస్థ భరిస్తూ హైదరాబాద్‌లో వంట చేసి జిల్లా కేంద్రానికి తీసుకొస్తున్నారు. మధ్యాహ్నం 12 నుంచి 2 గంటల వరకు భోజనం అందజేస్తున్నారు. భోజనంలో పప్పు కూరతో పాటు సాంబారు, పచ్చడి, 1 వాటర్ ప్యాకెట్ అందిస్తున్నారు. ఇదిలా ఉండగా భోజన కేంద్రాల్లో పని చేసే సిబ్బంది తగు శుభ్రత పాటించడం లేదన్న విమర్శలు ఉన్నాయి. రూ.5 భోజనం పై కొంతమంది సంతృప్తి వ్యక్తం చేస్తుండగా మరికొంత మాత్రం హరే రామ హరే కృష్ణ సంస్థ చేస్తున్న సేవ అభినందనీయమని పేర్కొంటున్నారు. అంతేకాక భోజనం తయారీలో గతంలో మాదిరిగా నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని, ఏదో నామమాత్రంగా చేస్తున్నట్లు అనిపిస్తుందని అసహనం వ్యక్తం చేస్తున్నారు. నాణ్యత ప్రమాణాలపై హరే రామ హరే కృష్ణ సంస్థ ప్రత్యేక దృష్టి సారించాలని పలువురు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఇకపోతే చేతులు శుభ్రం చేసుకునేందుకు నీటిని ఏర్పాటు చేస్తున్నా అవి సరిపోవడం లేదని కొంతమంది పేర్కొంటున్నారు.

నిరుపేదలు ఉపవాసం ఉండవద్దనే...



నిరుపేదలకు కనీసం ఒక్క పూటైనా కడుపు నింపాలన్న ఉద్దేశ్యంతో ఈ అన్నపూర్ణ కేంద్రాలను రెండున్నర సంవత్సరాల క్రితం ఏర్పాటు చేశాం. ప్రతీ రోజు సుమారుగా 800 మందికి పైగా ఇక్కడ భోజనం చేస్తుంటారు. ఈ భోజనానికి మునిసిపల్ శాఖ నుంచి ప్రతీ నెలా రూ.5 కోట్లకు పై చిలుకు ఖర్చు చేస్తుంది. దీంతో పాటు ఇక్కడ ఈ కేంద్రాల్లో క్లీనింగ్, వాటర్ వంటి సౌకర్యం ఏర్పాట్లు చేస్తున్నాం.

- సయ్యద్ ముసాబ్ అహ్మద్, మునిసిపల్ కమిషనర్, నల్లగొండ

భోజనం తయారీలో నాణ్యత పాటించాలి



హరే రామ హరే కృష్ణ సంస్థ చేస్తున్న సేవ అభినందనీయం. కానీ భోజనం తయారీలో గతంలో మాదిరిగానే నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదు. ఉప్పు, కారం, నూనె వంటివి కొలతల ప్రకారం కాకుండా ఇష్టం వచ్చినట్లుగా తయారు చేసినట్లు అనిపిస్తుంది. ఈ నాణ్యత ప్రమాణాల విషయమై సదరు సంస్థ ప్రత్యేక దృష్టి సారించాలి.

- ఏవై ఆచార్య, నల్లగొండ

కడుపు నింపుతున్న అన్నపూర్ణ



అన్నపూర్ణ కేంద్రాల్లో పెడుతున్న భోజనం ఎంతోమంది పేద, మధ్యతరగతి వర్గాలతో పాటు నిత్యం వివిధ పనులపై వచ్చే వారికి కడుపు నింపుతోంది. రూ.5 పెడితే చాయి కూడా రాని ఈ రోజుల్లో భోజనం పెట్టడం అభినందనీయం. కేంద్రాల చుట్టూ ప్రహరీని ఏర్పాటు చేసి శుభ్రత పాటిస్తే బాగుంటుంది.

- శివ, చీకటిమామిడి

14న నల్లగొండలో మహాప్రదర్శన



అంబేడ్కర్ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న సునీల్‌మాదిగ

నల్లగొండటౌన్, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈనెల 14న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మహా ప్రదర్శన నిర్వహించనున్నట్లు ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ బోడ సునీల్‌మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా అధక్షుడు బకరం శ్రీనివాస్‌మాదిగ అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ భవనంలో సోమవారం నిర్వహించిన ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ ముఖ్యకార్తల సమావేశానికి వారు హాజరై మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ శాస్త్రీయంగా చేసి మాదిగలకు కమిషన్ నివేదిక ప్రకారం 11శాతం రిజర్వేషన్ కేటాయించాలని డిమాండ్ చేశారు. మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు 2 పదవులు కేటాయించాలని అన్నారు.

ఈ నెల 4 నుంచి 10వ తేదీ వరకు గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో డప్పు బృందాలతో ప్రదర్శనలు చేపట్టాలని సూచించారు. జిల్లా కేంద్రంలో నిర్వహించే మహాప్రదర్శనకు ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ హాజరుకానున్నట్లు తెలిపారు. ఆయన పర్యటనకు అన్ని మండల, గ్రామాల నుంచి మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇరిగి శ్రీశైలం మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘాల నకిరేకల్, మునుగోడు, నల్లగొండ నియోజకవర్గాల ఇన్‌చార్జిలు మేడి శంకర్ మాదిగ, కొమిరి స్వామిమాదిగ, బొజ్జ దేవయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు మాచర్ల సుదర్శన్ మాదిగ, ఎరసాని గోపాల్ మాదిగ, కురుపాటి కమలమ్మమాదిగ, కందుల మోహన్ మాదిగ, బొజ్జ దేవయ్యమాదిగ, చింత శివశంకర్ మాదిగ, వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొత్త వెంకన్నయాదవ్, వంగూరి ప్రసాద్, మాచర్ల ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలి



ప్రభుత్వ కళాశాల అధ్యాపకులతో కాలేజీ విద్యార్థులు

నార్కట్‌పల్లి, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ పరీక్షల్లో గత విద్యా సంవత్సరం మాదిరిగానే ఈ విద్యా సంవత్సరం కూడా వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని నార్కట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ సిల్వేరు లింగమూర్తి ఆకాంక్షించారు. కాలేజీ ఆవరణలో సోమవారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. కష్టపడి చదివిన ప్రతిఫలాన్ని మంచి మార్కులు సాధించడం ద్వారా నిరూపించుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ ఎండీ ఇస్మాయిల్, కాలేజీ అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

● మండల కేంద్రంలోని స్ఫూర్తి జూనియర్ కళాశాలలో వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ ప్రిన్సిపాల్ సాగి శైలేంద్రకుమార్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం మొత్తం శ్రద్ధతో చదివిన చదువుకు ప్రయోజనం కలిగేలా మనసు పెట్టి పరీక్షలు రాయాలని అన్నారు. ఉన్నత చదువులు చదివి భవిష్యత్తులో ఉత్తమంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వ్యవహర్త ముద్దం నర్సింహ, మాజీ జడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య, డైరెక్టర్లు వంగాల శ్రీనివాస్‌రెడ్డి, కొప్పు నాగరాజు, ముద్రబోయిన మల్లేష్, కావటి సత్తయ్య, శ్రీశైలం, అధ్యాపకులు బ్రహ్మాచారి, శ్వేత, గణేష్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

నాగన్నగౌడ్‌కు ప్రాధాన్యమివ్వాలి

● ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు అంబటి సోమయ్య

నల్లగొండటౌన్, మార్చి 3(ఆంధ్రజ్యోతి): ఐఎన్‌టీయూసీ బలోపేతానికి కృషి చేసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న యరగాని నాగన్నగౌడ్‌కు ఎమ్మెల్సీ పదవిని ఇచ్చి సముచిత స్థానం కల్పించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి సోమయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని కె.అంజయ్య కార్మికభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 40సంవత్సరాలుగా ఎంపీటీసీగా, హుజూర్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా, పీసీసీ రాష్ట్ర కమిటీ సభ్యులుగా పార్టీకి, ప్రజల కు విశేష సేవలు అందించారని పేర్కొన్నారు. అలాంటి వ్యక్తికి సముచిత గౌరవం కల్పించాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి ఉందన్నారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జిల్లా చీఫ్ ఉపాధ్యక్షుడు పేరిక వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షుడు జమాలుద్దీన్, నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షుడు అన్వరుద్దీన్, మెడికల్ అండ్ హెల్త్ అధ్యక్షుడు బిక్షం, జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకుశాల వెంకన్న, శంభిరెడ్డి, సహదేవ్, మహమూద్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అంబటి సోమయ్య

శివలీలారెడ్డికి ఆర్యాణి కళావేదిక పురస్కారాలు

కనగల్, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): కనగల్ గ్రామానికి చెందిన సామాజిక సేవా కార్యకర్త, న్యాకంబాల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు శివలీలారెడ్డి ఉగాది పురస్కారాన్ని అందుకున్నారు. హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో శ్రీఆర్యాణి సకల కళావేదిక ఆధ్వర్యంలో డాక్టర్ దూడపాక శ్రీధర్ ఆమెకు విశ్వశాంతి, ఉగాది పురస్కారాలతో పాటు బంగారు పతకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శివలీలారెడ్డి చేపడుతున్న పలు సామాజిక సేవా కార్యక్రమాలను కొనియాడారు. కార్యక్రమంలో దర్శకుడు సముద్ర, సినీనటులు హర్షిణి, ఠాకూర్, సురేష్, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలను విజయవంతం చేయాలి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేలు

శాలిగౌరారం, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): శాలిగౌరారం మండలం వల్లాల గ్రామంలోని పార్వతీ శంభులింగేశ్వర స్వామి ఆలయంలో జరిగే నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ నెల 5న బుధవారం ఆలయంలో నిర్వహించే ఆంజనేయస్వామి ప్రభల కార్యక్రమానికి హాజరుకావాలని ఎమ్మెల్యే సామేలను వల్లాల మాజీ సర్పంచ్ భూపతి వెంకన్న కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, సామాజికవేత్త సిరిపోలు సుధాకర్, నాయకులు పెరుమాండ్ల నరేష్, నాయకులు పుల్లూరి దేవేందర్, గుండ్లపెల్లి శంకర్, నాగరాజు, అంజయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా వెంకటేశం



వెంకటేశం

శాలిగౌరారం, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) సంఘం జిల్లా అధ్యక్షుడిగా బైరబోయిన వెంకటేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. శాలిగౌరారం మండలం పెర్కకొండారం ఉన్నత పాఠశాలలో తెలుగు పండిట్ స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న బైరబోయిన వెంకటేశం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వెంకటేశం మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న డీటీఎఫ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. వెంకటేశం ఎంపికపై శాలిగౌరారం డీటీఎఫ్ మండలశాఖ అధ్యక్షుడు బి.సైదులు, ప్రధాన కార్యదర్శి కె.యాదగిరి, మండల బాధ్యులు హర్షం వ్యక్తం చేశారు.

నీటిఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో జ్యోతిలక్ష్మి

శాలిగౌరారం, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): వేసవిలో ప్రజలు తాగునీటి సమస్యలు తలెత్తకుండా పంచాయతీ కార్యదర్శులు ముందస్తుగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి కోరారు. ఎంపీడీ వో కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమీక్షా స మావేశంలో ఆమె మాట్లాడారు. తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తుగా యాక్షన్ ప్లాన్ తయారుచేయాలని సూచించారు. గ్రామాల అభివృద్ధి కోసం అన్ని గ్రామాల్లో ఇంటి పన్నులను వసూలు చేయాలని, ఉపాధి కూలీలకు పని కల్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీవో అల్లూరి పద్మ, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి : వీరేశం

కట్టంగూరు, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని గార్లబాయిగూడెం గ్రామంలో సోమవారం నిర్వహించిన గంగాదేవి, మల్లికార్జున స్వామి పండుగలకు ఆయన హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాల్లోని యువత దైవభక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే డోలు వాయించి గ్రామస్థులో ఉత్సాహం నింపారు. దేవాలయ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేసి ప్రభుత్వం నుంచి అధిక నిధులు తెప్పిస్తానన్నారు. కార్యక్రమంలో నాయకులు నంద్యాల వెంకట్‌రెడ్డి, ఎడ్ల పెద్ద రాములు, సత్తయ్య, విష్ణు, నాగయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

కబ్జాలో ఉన్న పేదలకు పట్టాలు ఇవ్వాలి

మర్రిగూడ, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): మండంలోని ఖుదాభక్షపల్లి గ్రామంలోని సర్వేనెంబర్ 39, 44, 285, 286లో గల ప్రభుత్వ సీలింగ్ భూమిలో సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు ఇవ్వాలని సీపీఐ నాయకులు సురేష్, నిరంజన్, అశోక్ డిమాండ్ చేశారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఖుదాభక్షపల్లి గ్రామంలో ఉన్న 500ఎకరాల భూమిలో 150 మంది రైతులు 1996 నుంచి 2018 వరకు సా గులో ఉన్నట్లు రెవెన్యూ రికార్డులో ఉందని తెలిపారు. 2017లో ధరణి ఆన్‌లైన్ వచ్చినప్పటి నుంచి వారి పేర్లు తొలగించారని రైతులు ఆరోపించారు. అధికారులు స్పందించి వారి సమస్యకు పరిష్కారం చూపి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలువురు బాధితులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 60

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.110	170	190
సూర్యాపేట	రూ.125	170	200
నల్లగొండ	రూ.125	170	194

ఉష్ణోగ్రత గరిష్ఠం 35.0 , కనిష్ఠం 19.4

● శేషవాహనంపై నృసింహుడు



యాదగిరిగుట్ట లక్ష్మీనృసింహుడి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం స్వామివారు మత్స్యావతారంలో దర్శనమిచ్చారు. అదేవిధంగా స్వామివారిని పెళ్లి కుమారుడిగా ముస్తాబు చేసి సేవించారు. సాయంత్రం శేషవాహనంపై తిరువీధి సేవ నిర్వహించారు.

(ఆంధ్రజ్యోతి, యాదాద్రి, యాదగిరిగుట్ట) •6లో..



నల్లగొండ జిల్లా కేంద్రంలో కౌంటింగ్ నిర్వహిస్తున్న సిబ్బంది



విజయం సాధించిన పీఆర్టీయూ అభ్యర్థి పింగిలి శ్రీపాల్‌రెడ్డికి ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న ఆర్వో ఇలా త్రిపాఠి

పీఆర్టీయూకే పట్టం

» శ్రీపాల్‌రెడ్డి విజయం » ద్వితీయ ప్రాధాన్య ఓట్లతో గెలుపు

హోరాహోరీగా సాగిన నల్లగొండ-ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానంలో పీఆర్టీయూ అభ్యర్థి పింగిలి శ్రీపాల్‌రెడ్డి విజయం సాధించారు. సమీప ప్రత్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్సీ,యూటీఎఫ్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి కంటే ఆధిక్యం సాధించిన శ్రీపాల్‌రెడ్డి గెలుపొందినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి,నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం రాత్రి అధికారికంగా ప్రకటించారు. మూడో స్థానంలో పీసీసీ అధికార ప్రతినిధి, టీపీఆర్టీయూ అభ్యర్థి గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి నిలిచారు. హర్షవర్ధన్‌రెడ్డి నిష్క్రమణ (ఎలిమినేషన్) తర్వాత శ్రీపాల్‌రెడ్డికి 11099 ఓట్లు రాగా, నర్సిరెడ్డికి 8,448 ఓట్లు వచ్చాయి. తొలుత మొదటి ప్రాధాన్య ఓట్ల లెక్కింపు అనంతరం కోటా ఓటు 11,821 ఓట్లు ఎవరికీ రాకపోవడంతో ద్వితీయ ప్రాధాన్య ఓట్లను లెక్కించారు. మొదటి ప్రాధాన్య ఓట్ల లెక్కింపు అనంతరం అతి తక్కువ ఓట్లు వచ్చిన స్వతంత్ర అభ్యర్థులు 13 మందిని 14వ రౌండ్ వరకు ఎలిమినేట్ చేస్తూ ద్వితీయ ప్రాధాన్య ఓట్లు లెక్కించారు.

-(ఆంధ్రజ్యోతి ప్రతినిధి,నల్లగొండ)

నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఆర్జాలబావి వద్ద ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రంలో సోమవారం ఉదయం 8గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ మొదలైంది. ఉదయం 7గంటలకే ఎన్నికల పరిశీలకుడు రాష్ట్ర పర్యావరణ, అటవీ, సైన్స్, టెక్నాలజీశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మహ్మద్ నదీమ్ అహ్మద్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్‌చంద్రపవార్ కౌంటింగ్ కేంద్రం వద్దకు చేరుకున్నారు. అభ్యర్థులు, పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ తాళాలు తెరచి బ్యాలెట్ బాక్సులను పటిష్ట భద్రత నడుమ కౌంటింగ్ హాల్‌కు తరలించారు. ఎనిమిది రౌండ్లలో బ్యాలెట్ బాక్సుల్లోని బ్యాలెట్ పేపర్లన్నింటినీ ఓ డ్రమ్ములో వేసి కలిపారు. ఆ తర్వాత 25 బ్యాలెట్లను ఒక కట్టగా కట్టారు. మొత్తం 25 టేబుళ్లకు ఈ బ్యాలెట్లను సమానంగా పంపిణీ చేశారు. ఈ ప్రక్రియ మొత్తం ఉదయం 11.30లోగా పూర్తి చేసి, అప్పటి నుంచి టేబుళ్ల వారీగా కౌంటింగ్‌ను ప్రారంభించారు. మధ్యాహ్నం 3.40లోగా మొదటి ప్రాధాన్య ఓట్ల లెక్కింపు పూర్తిచేసి, చెల్లని ఓట్లను, చెల్లిన ఓట్లను తేల్చేశారు. నియోజకవర్గంలో మొత్తం 25,197 ఓట్లకు 24,135 ఓట్లు పోలయ్యాయి. అందులో 494 ఓట్లు చెల్లకుండా పోయినట్లు నిర్ధారించారు. 23,641 ఓట్లను పరిగణనలోకి తీసుకొని కోటా ఓటు 11,821గా నిర్ధారించారు. మొదటి ప్రాధాన్య ఓట్లలో ఎవరికీ కోటా ఓటు రాకపోవడంతో మధ్యాహ్న భోజన విరామం అనంతరం 4.15గంటల నుంచి ద్వితీయ ప్రాధాన్య ఓట్ల లెక్కింపును ప్రారంభించారు.

15వ రౌండ్ నుంచి కీలక అభ్యర్థుల ఎలిమినేషన్

ఎమ్మెల్సీ కౌంటింగ్‌లో ఎవ్వరికీ కోటా ఓట్లు 11,821 రాకపోవడంతో రెండో ప్రాధాన్య ఓట్లు ఎలిమినేషన్ పద్ధతిలో లెక్కించారు. అయితే 14వ రౌండ్ వరకు అతి తక్కువ ఓట్లు వచ్చిన అభ్యర్థులను...



- మిగతా 7వ పేజీలో...



ఉపాధ్యాయుల ఆత్మ గౌరవానికి సూచిక

నా గెలుపు ఉపాధ్యాయుల ఆత్మ గౌరవానికి సూచిక. ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యల పరిష్కారానికి నా వంతుగా నిరంతరం శ్రమిస్తా. రాజకీయాలకు అతీతంగా ఉపాధ్యాయుల కోసం పోరాడతాం. ఉపాధ్యాయుల పక్షాన రానున్న ఆరేళ్లు కృషి చేస్తా. ప్రభుత్వంతో మాట్లాడి అన్ని సమస్యల పరిష్కారానికి ప్రయత్నం చేస్తాం.

- పింగిలి శ్రీపాల్‌రెడ్డి

చెల్లని ఓట్లు ఇలా..

2019లో	2025లో
858	494

క్రస	అభ్యర్థి	రౌండ్-1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	15	16	17	18	19	మొత్తం
1	పింగిలి శ్రీపాల్‌రెడ్డి	6035	0	0	0	3	4	3	2	1	6	22	14	15	60	751	757	1348	2078	2870	13969
2	అలుగుబెల్లి నర్సిరెడ్డి	4820	0	0	0	3	2	1	10	0	6	10	7	25	62	259	455	788	2000	0	8448
3	గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి	4437	0	1	2	1	2	1	3	1	3	12	20	19	94	203	510	725	0	0	6034
4	పూల రవీందర్	3115	0	0	2	1	1	5	2	9	5	13	28	21	47	368	375	0	0	0	3992
5	పులిసర్వోత్తంరెడ్డి	2289	0	0	0	1	0	5	2	5	2	12	15	6	57	251	0	0	0	0	2645
6	సుందర్‌రాజు	2040	0	1	1	1	3	0	2	1	6	14	9	13	50	0	0	0	0	0	2141
7	కొలిపాక వెంకటస్వామి	421	0	1	0	0	0	1	0	0	2	1	7	6	0	0	0	0	0	0	439
8	దామెర బాబురావు	128	0	0	0	0	0	0	0	0	0	1	3	0	0	0	0	0	0	0	132
9	జె.శంకర్	113	0	1	0	0	0	1	0	2	0	3	0	0	0	0	0	0	0	0	120
10	ఏలె చంద్రమోహన్	100	0	0	0	0	0	0	0	0	2	0	0	0	0	0	0	0	0	0	102
11	తాటికొండ వెంకటరాజయ్య	36	0	0	0	0	0	1	0	2	0	0	0	0	0	0	0	0	0	0	39
12	జంగిటి కైలాసం	26	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	26
13	పన్నాల గోపాల్‌రెడ్డి	24	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	24
14	అర్వ స్వాతి	19	0	0	0	0	1	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	20
15	లింగిడి వెంకటేశ్వర్లు	15	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	15
16	తలకోల పురుషోత్తంరెడ్డి	11	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	11
17	బంకా రాజు	7	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	7
18	కంటె సాయన్న	4	1	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	5
19	చలిక చంద్రశేఖర్	1	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	1
	ఇన్‌వ్యాలీడ్	0	0	1	2	1	2	2	3	5	7	14	17	27	69	309	548	1131	1956	5578	9672

ముందుకు సాగని
డిజిటల్ క్రాప్ సర్వే

● సిగ్నల్ అందక, భూములు తెలియక మందకొడిగా

● యాదాద్రి జిల్లాలో 50శాతం సర్వేనే పూర్తి •7లో..



కోర్టు నిర్మాణం పూర్తి చేయాలి

జిల్లా ప్రధాన న్యాయాధికారి నాగరాజు



నిడమనూరులో కోర్టు భవనాన్ని పరిశీలిస్తున్న జిల్లా ప్రధాన న్యాయాధికారి నాగరాజు

నిడమనూరు,మార్చి 30(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో నిర్మిస్తున్న మున్సిఫ్ కోర్టు భవన నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా ప్రధాన న్యాయాధికారి నాగరాజు ఆదేశించారు. సోమవారం ఉదయం నిడమనూరులో కోర్టు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. భవనం అంతటా కలియతిరిగి అన్ని గదులను పరిశీలించారు. పనుల పురోగతి గురించి కాంట్రాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఎన్నిరోజుల్లో నిర్మాణ పనులు పూర్తి చేస్తారని ప్రశ్నించగా, రెండు వారాల్లో పనులు మొత్తం పూర్తి చేస్తామని కాంట్రాక్టర్ తెలిపారు. నిర్మాణం పనులను వేగవంతం చేయాలని, పనులను నాణ్యతగా చేపట్టాలన్నారు. కోర్టు భవనం పూర్తయితే కక్షిదారులకు సత్వర న్యాయం జరుగుతుందని అన్నారు. పనులను జాప్యం చేయకుండా సత్వరమే పూర్తి చేసి అప్పగించాలని ఆదేశించారు. ఆయన వెంట స్థానిక జూనియర్ సివిల్ జడ్జి స్వప్న, కోర్టు సూపరింటెండెంట్ శర్మ, ఏఎస్ఐ, సిబ్బంది ఉన్నారు.

బాధిత మహిళలకు అండగా ఉండాలి



భరోసా సమీక్షలో మాట్లాడుతున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్, పాల్గొన్న జిల్లా అదనపు అండ్ సెషన్స్ జడ్జి కులకర్ణి, డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ చైర్‌పర్సన్ దీప్తి

నల్లగొండ, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): లైంగిక వేధింపులకు గురైన బాధిత మహిళలకు అండగా ఉండి భరోసా కల్పించాలని జిల్లా అదనపు, సెషన్స్ జడ్జి కులకర్ణి, డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ చైర్‌పర్సన్ దీప్తి అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఆధ్వర్యంలో భరోసా కన్వెన్షన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహిళల భద్రత, పిల్లల రక్షణ, బాధితులకు న్యాయం అందించడంలో సంబంధిత విభాగాల మధ్య సమన్వయం ఉండాలన్నారు. లైంగిక వేధింపులు, గృహహింస, బాలలపై హింసకు గురైన వారికి భరోసా కేంద్రం ద్వారా మద్దతు అందిస్తామన్నారు. బాధితులకు సత్వర న్యాయం అందించడం జరుగుతుందన్నారు. అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ మౌనిక, హరికృష్ణ, కృష్ణ, మోహన్‌రావు, హరిత, శ్రీధర్, గణేష్, అంజలి, నళిని, తదితరులు పాల్గొన్నారు.

చివరి ఆయకట్టు వరకు నీరందించాలి

» నీటి సరఫరాను అధికారులు పర్యవేక్షించాలి » విద్యుత్ సరఫరాలో లోటు రావద్దు » ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న సీఎస్ శాంతికుమారి

భువనగిరి (కలెక్టరేట్), మార్చి 3 (ఆంధ్రజ్యోతి): రైతాంగానికి యాసంగిలో చివరి ఆయకట్టు వరకు నీరందించి నీటి సరఫరాను అధికారులు పర్యవేక్షించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. సాగునీరు, విద్యుత్ సరఫరా, అధికారులు గురుకులాల సందర్శనపై జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆమె సమీక్షించారు. సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ సాగుకు విద్యుత్ సరఫరాలో లోటు రావద్దని, ప్రణాళిక ప్రకారం రిజార్వాయర్ల నీటిని వినియోగించుకోవాలని సూచించారు. ఈ సీజన్‌లో ముఖ్యంగా సిద్దిపేట, జనగామ, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, వనపర్తి జిల్లాలో నెలకొన్న నీటి సమస్యలను పర్యవేక్షిస్తూ పొలాలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చివరి ఆయకట్టు పొలాలకు నీరు అందకపోవడం, భూగర్భ జలాలు తగ్గడం వల్ల కొంతమేరకు రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న అంశంపై దృష్టి సారించాలని చెప్పారు. ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరాలో లోటు రావద్దని, పీక్ డిమాండ్‌కు తగ్గట్టుగా రెడీగా ఉండాలని డిస్కమ్ అధికారులకు సూచించారు. గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలలో అధికారుల సందర్శన తర్వాత మార్పులు వచ్చాయని డైట్ మెనూ పక్కాగా అమలు చేస్తుండటంతో ఆహార నాణ్యత పెరిగిదన్నారు. అదేవిధంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ హనుమంత రావుతో పాటుగా విద్యుత్, వ్యవసాయ, నీటి పారుదల అధికారులు పాల్గొన్నారు.

చెరువులు నిండుగా.. పైరు పచ్చగా

● వేసవిలోనూ చెరువులకు జలకళ ● గ్రామాల్లో అలుగు పోస్తోన్న చెరువులు ● లో లెవెల్ కెనాల్ ద్వారా చేరుతున్న నీరు ● చెరువుల కింద భూములు సస్యశ్యామలం ● సాగు, తాగునీటి కష్టాలకు చెక్



నిండా నీటితో అలుగుపోస్తున్న నిడమనూరు మండలం తుమ్మడం చిన్నచెరువు •8లో..

100శాతం పన్నులు వసూలు చేయాలి

డీపీవో కొండా వెంకయ్య



కట్టంగూరులో మాట్లాడుతున్న డీపీవో వెంకయ్య

కట్టంగూరు, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాల్లో పన్ను బకాయిలను 100శాతం వసూలు చేసే లక్ష్యంగా పంచాయతీ కార్యదర్శులు పనిచేయాలని జిల్లా పంచాయతీ అధికారి కొండా వెంకటయ్య అన్నారు. కట్టంగూరులోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం జరిగిన పంచాయతీ కార్యదర్శుల మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. పంచాయతీల్లో పన్ను వసూళ్లు, గ్రామాల్లో వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈనెలాఖరు వరకు అన్ని రకాల బకాయిలను వసూలు చేయాలని ఆదేశించారు. పన్నుల వసూళ్లపై నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత కార్యదర్శులపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామపంచాయతీల్లో నీటిఎద్దడి నివారణకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. కార్యక్రమంలో నల్లగొండ డివిజన్ పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో జ్ఞానప్రకాశ్‌రావు, ఇన్‌చార్జి ఎంపీవో చింతమల్ల చలపతి, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సెమినార్‌కు బాలరాజు



ముద్దాడ బాలరాజు

డిండి, మార్చి 3(ఆంధ్రజ్యోతి): డిండి మండలంలోని తవక్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ముద్దాడ బాలరాజుకు యూజీసీ నిర్వహించే జాతీయ సెమినార్‌కు సోమవారం ఆహ్వానం అందింది. ఈనెల 6, 7 తేదీల్లో గుంటూరు జిల్లాలోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరిగే ఎడ్యుకేషనల్ పర్‌స్పెక్టివ్స్ అండ్ రోల్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేటర్స్ ఇన్ ఇండియా(విద్యా దృక్పథాలు మరియు భారతీయ ఉపాధ్యాయ విద్యావేత్తల పాత్ర) అనే అంశంపై ప్రసంగించనున్నారు. రెండు రోజులపాటు జరిగే ఈ సదస్సుకు జాతీయ విద్యావేత్తలు, విషయ నిపుణులు, యూనివర్సిటీ ప్రొఫెసర్లు, రిసెర్చ్ స్కాలర్స్ హాజరవుతారని తెలిపారు. భారతీయ విద్యా విధానాలు, నూతన దృక్పథాలపై సూచనలు చేసే అవకాశం రావడం బాధ్యతగా భావిస్తానని బాలరాజు ఈ సందర్భంగా తెలిపారు. ఉపాధ్యాయుడిగా, బోధనా విధానాల విశ్లేషకుడిగా, పోటీ పరీక్షల విషయ నిపుణుడిగా సేవలు అందిస్తున్న బాలరాజుకు ఈ సదస్సుకు ఆహ్వానం రావడంపై ఎంఈవో గోప్యానాయక్, ప్రధానోపాధ్యాయులు రాజేందర్‌రెడ్డి, వెంకటేష్ హర్షం వ్యక్తం చేశారు.

వ్యాపారులు లైసెన్స్ ఫీజు చెల్లించాలి

హాలియా, మార్చి 3(ఆంధ్రజ్యోతి): వృత్తి, వ్యాపార లైసెన్స్ ఫీజు మార్చి 31వ తేదీ లోపు చెల్లించాలని హాలియా మునిసిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో కోరారు. మార్చి 31వ తేదీ లోపు లైసెన్స్ ఫీజు చెల్లించి రసీదు పొందాలని లేనిపక్షంలో 25శాతం జరిమానాా చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. పట్టణ వ్యాపారులు ఫీజు చెల్లించాలని ఆయన కోరారు.

రహదారులు ఆక్రమిస్తే కఠిన చర్యలు

మిర్యాలగూడ టౌన్, మార్చి3(ఆంధ్రజ్యోతి): పట్టణంలో రహదారులు, ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మునిసిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ సోమవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. రహదారులు, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి వ్యాపారాలు సాగిస్తూ ప్రజలకు అసౌకర్యం కలిగించడం సరికాదని తెలిపారు. అలాంటి వారిపై పోలీసులు సహకారంతో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

చెరువులు నిండుగా.. పైరు పచ్చగా

● వేసవిలోనూ చెరువులకు జలకళ ● గ్రామాల్లో అలుగు పోస్తోన్న చెరువులు ● లో లెవెల్ కెనాల్ ద్వారా చేరుతున్న నీరు ● చెరువుల కింద భూములు సస్యశ్యామలం ● సాగు, తాగునీటి కష్టాలకు చెక్



అలుగు పోస్తున్న నిడమనూరు చెరువు

నిడమనూరు, మార్చి 3(ఆంధ్రజ్యోతి): వేసవికాలం మొదలైనప్పటికీ మండలం లోని వివిధ గ్రామాలు చెరువులు ఇప్పటికీ అలుగు పోస్తున్నాయి. మండలంలో ఆయకట్టు, నాన్ ఆయకట్టు గ్రామాల్లో ఐబీ పరిధిలో 23చెరువులు ఉన్నాయి. చెరువులన్నీ పూర్తిస్థాయిలో నీటితో నిండి ఉన్నాయి. రెండేళ్లుగా సరైన వర్షాలు లేనందున ఎండిన చెరువులు ఈ ఏడాది కురిసిన భారీ వర్షాలకు చెరువులు పూర్తిస్థాయిలో నీటితో నిండాయి. దీనికితోడు నాగార్జునసాగర్, లో లెవెల్ కెనాల్(ఎల్ఎల్సీ) నీటితో చెరువులు నింపాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో వరదకాల్వ నీటితో నాన్ ఆయకట్టు గ్రామాల్లోని చెరువులు కూడా నిండి ఉన్నాయి. ఎల్ఎల్సీ ద్వారా చెరువులకు నీరు వచ్చి చేరుతుండటంతో నాన్ ఆయకట్టు గ్రామాలైన ముప్పారం, సోమారిగూడెం, ఊట్కూరు, మార్పాక తదితర గ్రామాల చెరువులు నిండాయి. దీంతో రెండేళ్ల తర్వాత మండలంలోని చెరువులకు జలకళ సంతరించుకుంది. గొలుసుకట్టు చెరువులు కావడంతో దాదాపుగా అన్ని చెరువులు నిండి ఉన్నాయి. మూడేళ్ల క్రితం కురిసిన భారీ వర్షాలకు చెరువు తెగిపోవడంతో సకాలంలో మరమ్మతులు చేయనందున ఎండిపోయిన వెంగన్నగూడెం చెరువుకు ఎట్టకేలకు ఈ ఏడాది మరమ్మతులు చేయడంతో అది కూడా నీటితో కళకళలాడుతోంది. వెంగన్నగూడెం చె రువుకు నాగార్జునసాగర్ కాల్వ ద్వారా నీరు చేరుతుంది. వేసవికాలం మొదలవుతున్నా నిడమనూరు, తుమ్మడం, ముప్పారం చెరువులు అలుగు పోస్తున్నాయి. తుమ్మడం చిన్నచెరువు అలుగు ఎత్తిపోతలను తలపిస్తోంది. చెరువులు నిండుగా ఉండడంతో ఈ ఏడాది చెరువుల కింద వానాకాలం, యాసంగి సీజన్‌లలో గతంలో ఎన్నడూ లేని వి.దంగా పంటలు సాగు చేయడంతో చెరువుల కింద పంట భూములు సస్యశ్యామలమయ్యాయి.



ముప్పారంలో చెరువు కింద సాగుతున్న వరి పొలం

గ్రామాల్లో వేసవిలో తాగునీటి సమస్య కూడా తలెత్తే అవకాశం లేదని, వచ్చే సీజన్‌లో సాగు నీటికి కూడా ఇబ్బంది లేదని రైతులు ఆనందంతో ఉన్నారు.

ఆనందంగా ఉంది

ఈ ఏడాది మా ఊరి చెరువు నిండటం ఆనందంగా ఉంది. రెండేళ్లుగా చెరువులో నీళ్లు లేకపోవడంతో ఎన్నో ఇబ్బందులు పడ్డాము. కానీ ఈ ఏడాది భారీగా కురిసిన వర్షాలతో చెరువు నిండగా, ఇప్పటికీ లో లెవెల్ కెనాల్ ద్వారా నీరు వస్తుండంతో చెరువు అలుగు పోస్తుంది.



కంచి శ్రీనివాస్, ముప్పారం.

అన్ని చెరువులు నిండుగా ఉన్నాయి : ప్రవీణ్‌రాజ్, ఐబీ ఏఈ

మండలంలోని అన్ని చెరువులు అలుగు పోస్తున్నాయి. ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురవడంతో పాటు ఎల్ఎల్సీ ద్వారా అనేక గ్రామాల చె రువులకు ఇప్పటికీ నీరు చేరుతోంది. చెరువులు పూర్తిస్థాయిలో నిండి ఉన్నందున ఈ వేసవిలో ఎలాంటి నీటి సమస్య ఉండదు. చెరువులను నిత్యం పర్యవేక్షిస్తున్నాం.

సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలి



దేవరకొండ, మార్చి 3(ఆంధ్రజ్యోతి): పరిచయంలేని వ్యక్తులు కొత్త నెంబర్‌లతో ఫోన్ చేసి ఆధార్‌కార్డు, బ్యాంక్ వివరాలు అడిగితే తెలుపవద్దని, వెంటనే 100 నెంబర్‌కు ఫోన్ చేసి తెలపాలని దేవరకొండ సీఐ నర్సింహులు సూచించారు. దేవరకొండ పోలీస్‌స్టేషన్‌లో సోమవారం విలేకరులతో మాట్లాడారు. సైబర్‌నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొత్త వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని మాయమాటలు చెప్పి డబ్బులు వసూళ్లు చేసుకొని పరారవుతున్నారని, వారి మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. పట్టణంలో దొంగతనాల నివారణకు పెట్రోలింగ్ నిర్వహించి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇంటికి తాళంవేసి ఊరు వెళ్లేవారు ఇంట్లో నగదు, విలువైన బంగారు వస్తువులు పెట్టవద్దని, ఇరుగుపొరుగువారితోపాటు పోలీసులకు కూడ సమాచారం ఇచ్చి వెళ్లాలని కోరారు.

ప్రణాళికాబద్ధంగా పరీక్షలకు సిద్ధం కావాలి

హాలియా, మార్చి 3(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చక్కగా భయం లేకుండా ఒక లక్ష్యంతో ప్రణాళిక బద్ధంగా పరీక్షలకు సిద్ధం కావాలని మాస్టర్ మోటీవేటర్ బ్రదర్ షఫీ విద్యార్థులకు వివరించారు. హాలియా మున్సిపాలిటీలోని వీఎస్ఆర్ పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవ, వీడ్కోలు సమావేశంలో మాట్లాడారు. పోటీ ప్రపంచంలో తమ భవిష్యత్‌ను నిర్మించుకోవడానికి శ్రమించాలన్నారు. చదువు జ్ఞానంతో పాటు విలువలని, క్రమశిక్షణను నేర్పిస్తుందన్నానరు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శివర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు కాకునూరి నారాయణగౌడ్, గౌని రాజారమేష్‌యాదవ్, శివర్ల గాయత్రి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళాకు విశేష స్పందన



ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్ ధనుంజయ్ తదితరులు

మిర్యాలగూడ టౌన్, మార్చి 3(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని విజేత డిగ్రీ, పీజీ కళాశాలలో సోమవారం నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ప్రిన్సిపాల్ తెడ్ల ధనుంజయ్ మాట్లాడుతూ నలంద, ఎంఎస్ఎన్ లాబోరేటరీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మేళాకు ప్రస్తుత, పూర్వ విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. వారికి పలు అంశాలపై రాత, మౌఖిక పరీక్షలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ చూపిన వారిని ఎంపిక చేసి నియామకపత్రాలు అందజేసినట్లు తెలిపారు. విద్యార్థులు చదువులో రాణించడంతో పాటు స్కిల్స్ నేర్చుకుంటే ఉద్యోగావకాశాలు పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ఆయా సంస్థల ప్రతినిధులు మధుసూధన్, గణేష్, బాలకృష్ణ, మధు తదితరులు పాల్గొన్నారు.

నిడమనూరుకు నూతన 108 వాహనం

నిడమనూరు, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): నిడమనూరుకు నూతనంగా కేటాయించిన 108 అంబులెన్స్ వాహనాన్ని జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ నసీరుద్దీన్, జిల్లా మేనేజర్ మధు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి 108 అంబులెన్స్ సేవలు సత్వరం అందించి బాధితుల అభిమానం చూరగొనాలని సిబ్బందికి సూచించారు. 108 సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిడమనూరుకు గతంలో కేటాయించిన వాహనం 4 లక్షల కిలోమీటర్లకు పైగా తిరిగినందున పాత వాహనం స్థానంలో కొత్త వాహనానికి కేటాయించడంతో ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక 108 వాహన సిబ్బంది టీఎంటీలు నల్లగంతుల యాదగిరి, వెంపటి ప్రతాప్, పైలెట్ చిలుముల గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

మిర్యాలగూడ, మార్చి 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని యాద్గార్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు సమ్మేళనం నిర్వహించారు. 1999-2000 సంవత్సరంలో పదో తరగతి అభ్యసించిన పూర్వ విద్యార్థులు సోమవారం పాఠశాలలో కలుసుకుని నాటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. పాతికేళ్ల అనంతరం కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు బిక్షపతి, నాగార్జునరెడ్డి, సహాసి, కవితను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పద్మ, పిచ్చమ్మ, వాణి, ప్రణీత, సోములమ్మ, శ్రీదేవి, సంధ్య నాగేందర్, ప్రభాకర్, నాగయ్య, మహేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థులు ఇష్టపడి చదవాలి'

చింతపల్లి, మార్చి 3(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని హెచ్ఎం అనంత్‌రెడ్డి అన్నారు. సైన్స్ ఫెయిర్‌లో పాల్గొని కనబరిచిన మండలంలోని కుర్మేడ్‌లోని జడ్పీహెచ్ఎస్‌కు చెందిన 78మంది విద్యార్థులకు సోమవారం బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతో పాటు, పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఆరోగ్యమ్మ, వేణు, అమీర్, అలీ, మాధవి పాల్గొన్నారు.

'రామప్ప'ను చూసొచ్చాం..

చింతపల్లి, మార్చి 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని వెంకటేశ్వరనగర్(మాల్) జడ్పీహెచ్ఎస్ పాఠశాల పీఎం దర్శిని కార్యక్రమంలో భాగంగా వరంగల్‌లోని రామప్ప దేవాలయ విహారయాత్రకు ఎంపికైంది. జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు ఇటీవల హెచ్ఎం కృష్ణవేణి, అధ్యాపక బృందం పర్యవేక్షణలో విద్యార్థులు వరంగల్‌కు వెళ్లి అక్కడి ప్రాంతాలను చూసి వచ్చారు. కాకతీయుల కాలం నాటి రామప్ప ఆలయం ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా, విజ్ఞాన భాండారంగా విలసిల్లుతోందని విద్యార్థులు పేర్కొన్నారు. ఆనాటి సంస్కృతి, సంప్రదాయాలు, వివిధ కులమతాల కలవిడికలను కనులకు కట్టినట్లుగా ఉన్నాయని పేర్కొన్నారు. ఇక్కడి శిల్పా కళా సంపద, పురాణ ఇతిహాసాల్లోని సారాంశంతో పాటు రామాయణం, మహాభారతాల్లో అంతిమ ఘట్టాలు, యుద్ధ సమయంలో సైనికుల్లో కలిగించే ప్రేరణ, నేటి తరానికి ఒక అద్భుత నిఘంటువు అని రామప్ప విహార యాత్రకు వెళ్లి వచ్చిన విద్యార్థులకు తెలిపారు.



వరంగల్‌లోని రామప్ప దేవాలయం వద్ద చింతపల్లి మండలంలోని వెంకటేశ్వరనగర్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు

పురాణ ఇతిహాసాలు ఆకట్టుకున్నాయి



రామప్ప దేవాలయంలో రామాయణ, మహాభారతాల్లోని ఘట్టాలు క్రమ పద్ధతిలో చెక్కిన శిల్పాలు ఆకట్టుకున్నాయి. పుస్తకాల్లో చదువుకున్నప్పుడు ఊహించుకున్న క్షీరసాగరమథనం, నరకాసురవధ, గోపికావస్త్ర భరణం, గజాసుర సంహారం, తారకాసుర సంహారం, మన్మథ సంహారం, దక్షసంహారం, త్రిపురాసుర సంహారం ఘట్టాలు శిల్పాలు విశేషంగా ఉన్నాయి.

● శైలజ, పదో తరగతి (వీటీనగర్).

శిల్పాలకు ప్రాణమున్నట్లు అన్పించింది



మా పాఠశాల సేహితులతో కలిసి ఇటీవల వరంగల్‌లోని రామప్ప దేవాలయానికి వెళ్లాం. ఇక్కడి శిల్పాలను చూస్తుంటే నిజంగా వాటికి ప్రాణమున్నట్లుగా అనిపించింది. వేటకోసం వెళ్లిన ఓ గిరిజన మహిళ కాలికి ముళ్లు గుచ్చడంతో వచ్చిన వాపును రాతి శిల్పంలో చూపించారు. నాగకన్య నృత్య శిల్పాలు మమ్మల్ని ఆకట్టుకున్నాయి.

● రంజిత్‌కుమార్, పదో తరగతి, వీటీనగర్

మారం కృష్ణమూర్తి మృతి బాధాకరం : ఎమ్మెల్యే బాలు

పెద్దఅడిశర్లపల్లి, మార్చి3(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివ్యాంగుల ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, గుడిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మారం కృష్ణమూర్తి మృతి బాధాకరమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు ముచ్చర్ల ఏడుకొండలుయాదవ్ అన్నారు. గుడిపల్లిలో సోమవారం కృష్ణమూర్తి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. సంతాపం తెలిపిన వారిలో కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, మాజీ ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్మటీ సతీష్‌రెడ్డి, ముచ్చర్ల శ్రీకాంత్ యాదవ్, విడియాల బిక్షమయ్య, గుంజ నారాయణ, గురువయ్య, శ్రీనివాస్‌యాదవ్ తదితరులు ఉన్నారు.



కృష్ణమూర్తి మృతదేహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

రామానుజన్ సేవలు చిరస్మరణీయం



ఆశ్రమ విద్యార్థులకు దుస్తులు అందజేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

మిర్యాలగూడ టౌన్, మార్చి 3(ఆంధ్రజ్యోతి): ముడుంబై రామానుజాచార్యుల సేవలు చిరస్మరణీయమని సోషల్ వర్కర్లు ముక్కపాటి వెంకటేశ్వర్లు, డాక్టర్ జాడి రాజు, అన్నారు. లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ మాజీ చైర్మన్ రామానుజాచార్యుల జయంతి సందర్భంగా మిరియాం ఆశ్రమంలో కుటుం సభ్యులతో కలిసి దుస్తులు, చెద్దర్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సుదీర్ఘకాలం విద్యా సేవలందించిన రామానుజాచార్యులు రాష్ట్రపతి నుంచి ఆయన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారన్నారు. పట్టణంలో కంటి ఆస్పత్రి ఏర్పాటుకు కృషి చేసిన రామానుజాచార్యులు ప్రజల మనసులో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ముడుంబై మంగతా యారు, పాశం రవీంద్రారెడ్డి, రామారావు, నాయుడు, మోహన్‌రావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



ఉపాధ్యాయులతో విద్యార్థులు

కొండమల్లేపల్లి, మార్చి 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని చిన్న అడిశర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయలుగా, ఉన్నతాధికారులుగా, ప్రజాప్రతినిధులుగా వ్యవహరించారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కోటయ్య, ఉపాధ్యాయులు రవికుమార్, తులసి పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షల్లో 10 నిమిషాల సడలింపు ఇవ్వాలి



ఇంటర్‌బోర్డు కార్యదర్శిని కలిసి వినతిపత్రం అందజేస్తున్న బీసీ సంఘం నాయకులు

మిర్యాలగూడ, మార్చి 3(ఆంధ్రజ్యోతి): ఇంటర్ మీడియట్ పరీక్షల్లో 10 నిమిషాల సడలింపు ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ కోరారు. ఇంటర్‌బోర్డు కార్యదర్శి శ్రీకృష్ణ ఆదిత్యను హైదరాబాద్‌లోని కలిసి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోకి అనుమతించమనే నిబంధన లక్షలాది మంది విద్యార్థులకు పెనుభారంగా మారిందని అన్నారు. గ్రామీణ విద్యార్థులకు సకాలంలో బస్సులు అందక, మెరుగైన రవాణా సౌకర్యాలు లేక పోవడం, నగరాల్లో ట్రాఫిక్ సమస్యల వల్ల విద్యార్థులు పరీక్షా కేంద్రానికి సకాలంలో హజరుకాలేని పరిస్థితులు ఎదురౌవుతున్నాయని అన్నారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో వుంచుకుని 10 నిమిషాల సడలింపు ఇవ్వాలని బోర్డు కార్యదర్శికి అందజేసిన వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాసగౌడ్, ఓయూ జేఏసీ నాయకులు బండి నరేష్, మాలమహానాడు అధ్యక్షులు చంద్రమోహన్ రాయ్, బీసీ విద్యార్థి సంఘం ఓయూ ఇన్‌చార్జి గోద రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికురాలి బ్యాగు అప్పగించిన కండక్టర్



దేవరకొండ, మార్చి 3(ఆంధ్రజ్యోతి): మిర్యాలగూడ నుంచి దేవరకొండకు వస్తున్న ఆర్టీసీ బస్సులో ఓ మహిళ ప్రయాణికురాలు ఆదివారం బ్యాగు మర్చిపోయి కొండమల్లేపల్లిలో దిగింది. బ్యాగును గమనించిన కండక్టర్ క్రాంతి, డ్రైవర్ అబ్బాస్ అలీ ప్రయాణికురాలు మర్చిపోయిన బ్యాగును దేవరకొండ డిపో ఆర్టీసీ అధికారులకు అప్పగించారు. సోమవారం విచారణ జరిపి బస్సులో మర్చిపోయిన బ్యాగును మహిళ ప్రయాణికురాలు శ్రీదేవికి అప్పగించారు. అందులో విలువైన దుస్తులు ఇంటి పత్రాలు ఉన్నాయని బాధితురాలు తెలిపారు. నిజాయితీగా ప్రయాణికురాలు మర్చిపోయిన బ్యాగును డిపోలో అందజేసి నిజాయితీ చాటుకున్న కండాక్టర్ క్రాంతి, డ్రైవర్ అబ్బాస్ అలీని దేవరకొండ డిపో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు అభినందించారు.

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

కొండమల్లేపల్లి, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): ఈనెల 5 నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తహసీల్దార్ అన్వర్ హుస్సేన్ తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. పరీక్ష సమయంలో జిరాక్స్ సెంటర్లు మూసేయాలన్నారు.

పూర్వ విద్యార్థుల చేయూత అభినందనీయం



హాలియా, మార్చి 3(ఆంధ్రజ్యోతి): అనాథ విద్యార్థులకు పూర్వ విద్యార్థులు చేయూతనందించడం అభినందనీయమని అనుముల మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి అన్నారు. హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహిత దివంగత ముడుంబై రామానుజాచార్యులు 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఎమ్ఆర్సీ ఫౌండేషన్ అధ్వర్యంలో పూర్వ విద్యార్థి డిప్యూటీ కలెక్టర్ వాడాల రాములు సహకారంతో పాఠశాలలో చదివే తల్లి తండ్రులు లేని 30 మంది విద్యార్థులకు సోమవారం దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులంతా ఐక్యంగా ఉండి పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు, విద్యార్థుల సంక్షేమానికి కృషి చేయడం అభినందనీయమన్నారు. అదే విధంగా 10వ తరగతి చదువున్న 55 మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్ఎమ్ శైలజ, పూర్వ విద్యార్థులు షేక్ జలీల్, షేక్ షరీఫ్, శ్రీదేవి, నక్క శేఖర్, బాణాల వెంకటయ్య, రవీంద్రచారి, ఖాజామొయినుద్దీన్, గంజి శ్రీను, లవకుమార్, అక్కయ్యబాబు, వెంకటయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వెజిటేరియన్, నాన్‌వెజిటేరియన్ మార్కెట్ ఏర్పాటు చేయాలి

దేవరకొండ, మార్చి 3(ఆంధ్రజ్యోతి): దేవరకొండలో వెజిటేరియన్, నాన్‌వెజిటేరియన్ మార్కెట్ ఏర్పాటు చేయాలని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు గుండాల అంజయ్య యాదవ్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. దేవరకొండకు వెజిటేరియన్, నాన్‌వెజిటేరియన్ మార్కెట్ మంజూరైనప్పటికీ స్థల సేకరణలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా నిర్మాణానికి నోచుకోలేదని పేర్కొన్నారు. స్థలం కేటాయించి కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయాలని కోరారు.

మహా ప్రదర్శనను విజయవంతం చేయాలి

కొండమల్లేపల్లి, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): నల్లగొండలో ఈ నెల 14న జరిగే మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎదుళ్ల ఎల్లయ్యమాదిగ కోరారు. మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహా ప్రదర్శనకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక మందకృష్ణమాదిగ హాజరవుతున్నట్లు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ జనాభా ప్రాతిపదికన శాస్త్రీయ బద్ధంగా 11 శాతం రిజర్వేషన్ కల్పించాలని, మంత్రి వర్గ విస్తీర్ణలో మాదిగలకు రెండు పదవులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కబ్జాలో ఉన్న పేదలకు పట్టాలు ఇవ్వాలి

మర్రిగూడ, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): మండంలోని ఖుదాబక్షపల్లి గ్రామంలోని స ర్వేనెంబర్ 39, 44, 285, 286లో గల ప్రభుత్వ సీలింగ్ భూమిలో సాగు చేసుకుంటు న్న రైతులకు పట్టాలు ఇవ్వాలని సీపీఐ నాయకులు సురేష్, నిరంజన్, అశోక్ డిమాం డ్ చేశారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు.